నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం 30 జూన్ 2024 పేజీలు 12

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం వైభవంగా భాజ భజంత్రీల నడుమ వేడుకగా జరిగింది. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహస్వామి మూలమూర్తికి విశేష పూజలు ఆచరించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. తదుపరి సతి సమేత శ్రీవారి

మిగతా 2లో

### సామాజిక భద్రతా పింఛన్లు

## తీసుకొచ్చిందే తెలుగుదేశం పార్టీ

- ఎన్టీఆర్ రూ.35 నుంచి మొదలు పెడితే.. చంద్రబాబు నేడు 4వేలు చేశారు
- జులై 1న ఇంటింటికీ పింఛన్ అందిస్తాం..
- ఈ కార్యక్రమంలో ప్రతి టీడీపీ నాయకుడు పాల్గొనాలి..
- ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు..



రామగిరి మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాల్లో సామాజిక భద్రతా పింఛన్లను ప్రవేశపెట్టిందే... తెలుగుదేశం పార్టీ అని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జులై 1 నుంచి పెంచిన పింఛన్ ను అందించనున్న నేపథ్యంలో ఆమె రామగిరి మండలం వెంకటాపురంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ.35చొప్పున పింఛన్ అందించడం ప్రారంభించారని.. అది క్రమంగా పెంచుకుంటూ నేడు నాలుగు వేల రూపాయలకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మొదట రూ.35 ఉన్న పెన్షన్ ను చంద్రబాబు రూ.75కు పెంచారన్నారు. వైఎస్ 2004 ఎన్నికల ప్రచారంలో 2వందల రూపాయలు పింఛన్ ఇస్తామని చెప్పి 25రూపాయలు మాత్రమే పెంచారన్నారు. 2014 జూన్ 8న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్లను రూ.1,000కి పెంచారన్నారు.

మిగతా 2లో

## పేట్రేగిపోతున్న ఇసుకాసురులు..!

- మామిడి తోటలో నుంచి ఇసుక అక్రమ రవాణా..
- ప్రమాదకరంగా తారురోడ్డుపై ఇసుక - దారి ఏర్పాటుకు రాళ్లు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** పెన్నానదిలో ఇసుకాసురులు రోజు రోజుకూ పేట్రేగిపోతు న్నారు. సహజ సంపద హారతి కర్పూరంలా హరించుకు పోతోంది. పెన్నానది ఇసుకాసురులకు కాసుల నిధిగా మారింది. చెలిమి నుంచి నీటిని తోడినట్లు ఇసుకను తోడేయడంతో పెన్నా గర్భం ఘోషిస్తోంది. దీంతో పెన్నా కన్నీరు పెడు తోంది. పెన్నానది ఒకప్పుడు పారే సెలయేరు.. ఇసుక దిన్నెలతో ఎంతో ఆహ్లాదకరంగా ఉండేది. పండు వెన్నెల్లో పిండి ఆరబోసినట్లుగా ఉండే పెన్నా ప్రకృతి నేడు వికృతమై కళావిహీనమైంది. అలాంటి పెన్నానది ఇసుక భకాసురుల కోరల్లో చిక్కి సెల్య మవుతోంది. గతేడాది వచ్చిన భారీ వరదనీటికి పెన్నానదిలో పెద్దఎత్తున ఇసుక దిన్నెలు ఏర్పడ్డాయి. ఇదే అదును గా భావించిన పెద్దవడుగూరు మండలం కొండూ రు, గార్లదిన్నె మండలం ఇల్లూరు, శింగనమల మండలం కల్లుమడి మూడు గ్రామాలకు చెందిన నాయకులు సంబంధితాధికారులకు ముడుపులు ముట్టజెప్పి ఇష్టారాజ్యంగా దర్జాగా ఇసుక అక్రమ రవాణాకు తెరలేపినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎవరైనా అడిగితే ఆ మండలం నాయకులు ఈ మండలం నాయకులు అంటూ ఒకరిపై మరొకరు చెప్పుకుంటూ దాట వేస్తున్నారని మండిపడుతున్నారు. ఆ ప్రాంతంలో మూడు మండలాలు, మూడు గ్రామాల సరిహద్దులు ఉండడంతో అధికారులు సైతం ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. చుట్టుపక్కల గల రైతులు,ఆయా గ్రామాల ప్రజలు సైతం నోరుమెదపలేని దుస్థితి ఏర్పడింది. ఇలా అక్రమ ఇసుక తరలింపుతో చోటా నాయకులకు మూడు పువ్వులు.. ఆరు కాయలుగా ఆదాయం విరాజిల్లుతోంది. ఇక్కడి నుంచి ఇసుక జిల్లాలోని ప్రముఖ పట్టణాలతో పాటు పక్క రాష్ట్రంకు తరలిపోతోంది. దీనికి తోడు టిప్పర్లు అతి వేగానికి ఎప్పుడు ఏమి జరుగుతుం దోనని ఆయా గ్రామాల ప్రజలు బిక్కుబిక్కు మంటూ భయాందోళన చెందు తున్నారు. కాస్తో కూస్తో ఉన్న భూగర్భ జ లాలు అడుగంటిపోతే పెన్నా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు సైతం దాహం కేకలు వేయాల్సిందేనని మండిపడుతు న్నారు.

**ప్రమాదకరంగా తారురోడ్డుపై ఇసుక..**

ఇసుకాసురుల స్వార్థంకు అమాయకపు ప్రజలు బలికావాల్సి వస్తోంది. కల్లూరు, ఇల్లూరు గ్రామాలలో స్పీడు బ్రేకర్స్ వద్ద తారు రోడ్డుపై ఇసుక పడుతోంది.

మిగతా 4లో

### రాజీ కేసులకు

## లోక్ అదాలత్‌లో పరిష్కారం

- పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కె. రాకేష్



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ జడ్జి కె .రాకేష్ పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తి కోర్టు లో జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ పి సి (సిసి లు )105 చెక్ బౌన్స్ 2 కేసులలో 34 లక్షల మొత్తానికి పరిష్కారం బాంక్ రుణాలకు సంబందించిన పి ఎల్ సి 4 కేసులలో 3.65 లక్షల పరిష్కారం మద్యం కేసులు 2 మనీ సూట్ లకు సంబందించిన ఈ పి కేసులు 3 కేసులతో కలుపుకొని 116 కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించబడ్డాయి. ఈ సందర్భం గా జూనియర్ సివిల్ జడ్జి కె రాకేష్ మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకుచక్కటి పరిష్కార వేదికగా లోక్ అదాలత్ ను అభివర్ణించారు. కేవలం చిన్న పాటి తగాదాలు మనస్పర్థలు మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదుచేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వార కక్షి దారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు. పెండింగ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరగడం తో కోర్టులకు పనిభారం అధికమవుతోందన్నారు. ఈ క్రమం లో లోక్ అదాలత్ ద్వారా ఉభయపక్షాల మధ్య సయోధ్య తో రాజీకాదగ్గ కేసులకు పరిష్కారం

మిగతా 2లో

### స్వచ్ఛంద సేవ

## ముసుగులో అక్రమాలు..!

వివరాలు 5లో

- సేవాభారత్ ట్రస్ట్ నిర్వాకం - సేవల పేరుతో అక్రమాలు
- రాయదుర్గం పట్టణంతో పాటు ఇతర ప్రాంతాలలో వ్యవహారం



## సమస్యల గుర్తింపునకు శుభోదయం



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం శుభోదయం కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. స్థానిక తెలుగు తమ్ముళ్లు ఆయా కాలనీలలో సంచరి స్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. పట్టణంలోని20 వార్డులు తిరిగిన అనంతరం ఏయే కాలనీలలో ఎక్కడెక్కడ ఏసమస్యలు ఉన్నాయో పూర్తిగా నివేదికలు తయారు చేసి అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఆ సమస్యల పరిష్కారం కోసం గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, నాయకులు రాజు, తిమ్మప్ప, ఆచారి తదితరులు పాల్గొ న్నారు

## ఉద్యోగుల నిరీక్షణ..

### - పాత స్థానాలు కేటాయించాలంటూ ఆవేదన

### - ఎన్నికల కోడ్ ముగిసినా అమలుకాని వైనం

అనంతపురం, మేజర్ న్యూస్ : జిల్లాలో ఉద్యోగులు తమ పాత స్థానాలకు ఎప్పుడు చేరుతామని తీవ్ర నిరీక్షణలో ఉన్నారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. ఎన్నికల ప్రక్రియ జూన్ 6వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో పూర్తయిన ఇప్పటికీ ఉద్యోగులకు వారి వారి స్థానాలను కేటాయించక తీవ్ర ఆవేదనలో ఉద్యోగులు ఉన్నారు. గతంలో వారిని ఇతర ప్రాంతాలకు తరలించి ఎన్నికల విధులలో భాగంగా వారిని అక్కడ డిప్యూటేషన్ పై ఉంచారు. ఎన్నికల ప్రాసెస్ జూన్ 6వ తేదీకి పూర్తి కావడంతో తీవ్ర నిరీక్షణలో ఉన్న ఉద్యోగులకు ఎప్పటికీ విముక్తి లభిస్తుందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల నియమ నిబంధనలు ఎన్నికల కోడ్ పూర్తిస్థాయిలో ముగిసినప్పటికీ ఇప్పటికీ ఆయా ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను బదిలీ చేయకుండా అక్కడే విధులను నిర్వహిస్తున్నారు. దీంతో ఇతర ప్రాంతాలలో ఉన్న ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు.

## మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల విడుదల హర్షనీయం

### - జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కురుగుంట అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పన, భవనాల మరమ్మత్తులు, అవసరమైన పనువల కోసం రూ. 23 లక్షలు నిధులు జిల్లా కలెక్టర్ విడుదల చేయడంపై జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు, అప్పా కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న,సాకే చీరంజీవి,జె. రామన్న కురుగుంట పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మీనుగ రామాంజినేయులు, అప్ప జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ , జాయింట్ కలెక్టర్ల బృందం జిల్లా వ్యాప్తంగా ఇటీవల ప్రత్యేక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను స్వయంగా పరిశీలించారన్నారు. అక్కడ పరిస్థితులను, సదుపాయాలు చూసి చలించిపోయి వెంటనే నిధులు చేయడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శీన బాణాసి, తిరుపాలు నర్సినేగుంట. తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పంపిణీ



అనంతపురం, మేజర్ న్యూస్ : ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం రామాపురం గ్రామంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ సి డి సంస్థ చైర్మన్ లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో విద్య ఏ ఆధారమని కొనియాడారు. మరింత తోడ్పాటు అందించి వారికి ఉన్నత స్థానాన్ని చేరుకునేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రాజీ కేసులకు లోక్ అదాలత్‌లో పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

చూపి అవార్డు కాపీ అందజేస్తున్నామన్నారు ఇరు వర్గాలను లోక్ అదాలత్‌లో విచారించి దోషాలను వారికి వివరించి భవిష్యత్తులో పునరావృత్తం కారాదని హెచ్చరికలు సైతం జారీ చేస్తుండడం తో వారిలో నేర స్వభావాన్ని తగ్గించేందుకు కూడా లోక్ అదాలత్ ఉదోహదపడుతున్నాయని వివరించారు. లోక్ అదాలత్ లో సత్వర న్యాయం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి రాకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి న్యాయవాదులు రాజేంద్రప్రసాద్ రెడ్డి లెక్కల యదుభూషన్ , ఇందిర, లెక్కల కృష్ణప్రసాద్ యెన్ .శ్రీనివాసులు

లోక్ అదాలత్ సభ్యులు డి నాగేంద్ర జయభారతి రెడ్డి చల్లా చంద్రశేఖర్. కృష్ణమూర్తి కె .శ్రీనివాసులు మౌనిక క్రిమినల్ క్లర్క్ అశ్వర్థనారాయణ , ఎమ్ ఎల్ టి సి లక్ష్మీ నాయక్, యస్ ఐ లు సురేష్ కుమార్ , కృష్ణమూర్తి, సెబ్ సిఐ కామయ్య ఎస్ఐ రమణారెడ్డి యూనియన్ బాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ స్టేట్ బాంక్ సిబ్బంది మూడు మండలాల కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

### సామాజిక భద్రతా పింఛన్లు

# తీసుకొచ్చిందే తెలుగుదేశం పార్టీ

మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత రూ.1,000 నుంచి రూ.2వేలు చేసింది కూడా చంద్రబాబేనన్నారు. ఐదేళ్లలో 10రెట్లు పెంచి ఒక రికార్డు సృష్టించారన్నారు. వృద్ధులు, వికలాంగులకు మాత్రమే కాకుండా మత్స్యకారులకు, చేనేతలకు కూడా పింఛన్లు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన 2014 నాటికి 39,27,521 పెన్షన్లు ఉండగా.. 2019 మార్చి నాటికి 54.25 లక్షలకు పెంచామన్నారు. గతంలో జగన్ 3వేల రూపాయల పింఛన్ ఇస్తామని చెప్పి.. ప్రతి ఏడాది 250రూపాయలు మాత్రమే పెంచారన్నారు. తాము ఎన్నికల ముందు చెప్పినట్టు.. ఇప్పుడు నాలుగు వేల రూపాయలు పింఛన్ అందించబోతున్నామన్నారు. ఏప్రిల్ నుంచే ఈ పెంపును వర్తింప జేస్తూ జులై నెలలో ప్రతి పింఛన్ దారునికి 7వేల రూపాయలు ఇస్తున్నట్టు సునీత తెలిపారు. జూలై 1న జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని ఇంటింటికీ సచివాలయ సిబ్బంది పెన్షన్ డబ్బులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు/గ్రామ కమిటీ అధ్యక్షులు / క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌ఛార్జులు/ ఇతర పదవుల్లో ఉన్న నాయకులు అందరూ ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొనాలని సునీత సూచించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు మాజీ ఎంపీపీ పరందామయాదవ్ రామగిరి టిడిపి నాయకుడు గుర్రం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం

మొదటి పేజీ తరువాయి

ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి స్వామివారిని మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. తదనంతరం స్వామివారికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపములో కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి వారి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, నరసింహులు, నాగేంద్ర, దండా వెంకటేశులు, సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా కుల్లాయప్ప



ముదిగుబ్బ మేజర్ న్యూస్ : మండలంలోని మద్దన్నగారిపల్లి కి చెందిన బిల్లు కుల్లాయప్ప సత్య సాయి జిల్లా బీజేవైఎం కార్యదర్శిగా ఎంపిక య్యారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి నుండి ఈ మేరకు నియామక పత్రం అందినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన బిజెపి, బీజేవైఎం అభివృద్ధికి క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచే స్తానని, తన ఎంపికకు సహకరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### రూ.35 పింఛన్‌ను 4వేల వరకు

# తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీదే..

### - 1న పింఛన్ల పంపిణీ పండుగలో టిడిపి నాయకులు పాల్గొనాలి

### - అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : 35 రూపాయల పింఛన్ ను 4వేల రూపాయల వరకు తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జులై 1 నుంచి పింఛన్ల పంపిణీ నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రకటన విడుదల చేశారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి పింఛన్లు పెంచడమే కాకుండా.. వృద్ధులు వికలాంగులకు ఇచ్చే మొత్తాన్ని కూడా పెంచిందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ.35 చొప్పున పింఛన్ అందించడం ప్రారంభించారని.. ఇప్పుడు అది 4వేల రూపాయలకు చేరిందంటే ఆ ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైఎస్ 2004 ఎన్నికల ప్రచారంలో 2వందల రూపాయలు పింఛన్ ఇస్తామని చెప్పి 25రూపాయలు మాత్రమే పెంచారన్నారు. 2014 జూన్ 8న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్లను రూ.1,000కి పెంచారన్నారు. ఆ తర్వాత రూ.1,000 నుంచి రూ.2వేలు చేసింది కూడా చంద్రబాబేనన్నారు. గతంలో జగన్ 3వేల రూపాయల పింఛన్ ఇస్తామని చెప్పి.. ప్రతి ఏడాది 250రూపాయలు మాత్రమే పెంచారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు చెప్పినట్టుగానే.. ఏప్రిల్ నుంచే ఈ పెంపును వర్తింప జేస్తూ జులై నెలలో ప్రతి పింఛన్ దారునికి 7వేల రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు. జులై 1న జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ప్రతి సచివాలయం పరిధిలోని ఇంటింటికీ సచివాలయ సిబ్బంది పెన్షన్ డబ్బులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## శ్రీ నెట్టికంటున్ని దర్శించుకున్న ఎస్పీ గౌతమి శాలి

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని అనంతపురం జిల్లా ఎస్పీ గౌతమి సాలి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్, ఆలయ అధికారులు, ఏఈఓ మల్లికార్జున వేద పండితులు, అర్చకులు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతపురం ఎస్పీ గౌతమి సాలికు గుంతకల్లు రూరల్ సిఐ మహేశ్వర్ రెడ్డి, ఎస్సై సురేష్ కుమార్ బందోబస్తు నిర్వహించారు.



## పేద విద్యార్థులకు టెక్స్ట్ బుక్కులు పంపిణీ

**- సాయి కృష్ణ నంన్సింగ్ హెూం అధినేతలు డా జిఎన్ వెంకటేశ్, డా పత్తి హిమబిందు**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్ అధినేతలు డా జిఎన్ వెంకటేష్ మరియు అనంతపురం టిడిపి పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డా పత్తి హిమబిందు దంపతులు పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న 50మంది పేద విద్యార్థులకు టెక్ట్స్ బుక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డా పత్తి హిమబిందు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అలాగే రిటైర్డ్ లెక్చరరర్ సి రామాంజినేయులు ఆర్థికంగా వెనకబడ్డ విద్యార్థుల ఫీజు రూ.26వేలు చెల్లించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతలను పాఠశాల కమిటీ మెంబర్స్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు, పల్లవి నారాయణ, కదిరప్ప, ఆనంద్, నరేంద్ర పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన సరస్వతీ విద్యా మందిరం కమిటీ సభ్యులైన సెక్రటరీ బండారు అశ్వర్థమ్మకి, హెడ్మాస్టర్ దామోదర్ నాయుడుకి, రిటైర్డ్ ఎంఈఓ నారాయణస్వామికి, రిటైర్డ్ లెక్చరర్ రామాంజనేయులకు డాక్టర్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు.



## ఎంటిఎస్ ఉపాధ్యాయుని పదవీ విరమణ

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాదలూరు గ్రామం ఎంపీయుపిఎస్ ప్రైమరీ స్కూల్ పాఠశాలలో ఎంటిఎస్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ఇన్నయ్య శనివారం పదవి విరమణ చేశారు. ప్రధానోపాధ్యాయులు భారతి అధ్యక్ష తన పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది నిర్వహణలో భాగంగా జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ఇన్నయ్యకు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ 2 షానోవర్ భాషా, గ్రామ సర్పంచ్ లీలావతి, యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఆర్ మోహన్ బాబు, ప్రధాన కార్యదర్శి జి రామాంజనేయులు, యుటిఎఫ్ మండల నాయకులు హరినాథ్, రమేష్, మరియు పాఠశాల సిబ్బంది బి,హరిత గౌడ్, బిటి పద్మావతి, పి మాధవి, నాగరాజు, ఎంటిఎస్ ఉపాధ్యాయులు శంకర్, ఈశ్వర్ రెడ్డి, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## పదవీ విరమణ సర్వసాధారణం..

**- శేష జీవితం పుణ్యకార్యాలతో గడపాలి - ఎంఈఓ**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఉద్యోగస్తులకు పదవి విరమణ సర్వసాధారణం అని, మిగిలిన శేష జీవితం పిల్లలతోనూ పుణ్య కార్యాలతోను గడపాలని మండల విద్యాధికారి భవాని శంకర్ అన్నారు. కనేకల్ పట్టణం మండల పరిషత్ హిందూ బాలల ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ పదవి విరమణ సభ టి శేషారెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ బి ఎస్ హెచ్ఎం పదవి విరమణ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భవాని శంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు శేషారెడ్డి క్రమ శిక్షణతో మంచితనంతో విద్యార్థులతోనూ, ఉపాధ్యాయులతోనూ అన్యోన్యంగా ఉండేవారన్నారు. ఉపాధ్యాయులు గాని ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ముందు పడి వారి సమస్యను తీర్చే వారన్నారు. ఇలాంటి ఉపాధ్యాయుడు పదవీ విరమణ ద్వారా మనకు దూరం అవడం విచారకరమన్నారు. తన తోటి ఉపాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భవాని శంకర్, టీచర్స్ జయరామిరెడ్డి, మోసెస్ శివారెడ్డి, వెంకటాచలపతి, వెంకటేశులు మరియు ఇతర ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## అభివృద్ధికి గత పాలకుల గ్రహణం : ఎమ్మెల్యే

**-టిడిపి హయంలో అభివృద్ధి చేస్తా**

**-గుత్తి చేరువుకు నీరు తెప్పించి నీటి సమస్యను పరిష్కారిస్తాం**

**గుత్తి, మేజర్ న్యూస్ :** గత వైకాపా ప్రభుత్వం పాలకుల నిర్లక్ష్యం వల్ల మున్సిపల్ అభివృద్ధి శూన్యం అయిందని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బి, కమీషనర్ శ్రీనివాసులు అద్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హజరైయ్యారు. ఎమ్మెల్యేకు కమీషనర్ శ్రీనివాసులు, చైర్ పర్సన్ వన్నూర్‌బి, కౌన్సిలర్లు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఆధికారులు అజేండాలో కనపరిచిన అంశాలను వివరించగా వైస్ చైర్ పర్సన్ వరలక్ష్మి, కౌన్సిలర్లు పద్మలత రెడ్డి, ఫరూక్, శివ అజేండాలో నిధులకు ఖర్చు చేస్తున్నారే కాని సమస్యలు పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. కోట్ల రూపాయలు వినియోగించిన నీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. గత ఆరు నెలలుగా మునిసిపాలిటీ వార్డులో తాగునీటి సమస్య తలెత్తి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం ఆధికారులు దృష్టికి తీసుకేళ్లినా ఫలితం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకేళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌన్సలర్లు సహకరిస్తే మునిసిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తాన్నారు. అంతేకాకుండా గుత్తి చెరువుకు నీరు తేప్పించి గుత్తిలో నీటి సమస్య పరిష్కారిస్తామన్నారు. అనంతరం మునిసిపాలిటీ కి జనరల్ ఫండ్ సంవత్సరం అదాయం ఎంత వస్తుంది, ఎంత వ్యయం చేస్తున్నారని కమీషనర్ విచారించారు. అంతేకాకుండా మునిసిపల్ పరిధిలో అన్యాక్రాంతం అయిన స్థలాన్ని పరివేక్షించాలని ఆధికారులను ఆదేశించారు. మునిసిపాలిటీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ అసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే : గుత్తి ప్రభుత్వ అసుపత్రిని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శనివారం సందర్శించారు. అసుపత్రిలోని మహిల వార్డు పురుషుల వార్డును అసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం అసుపత్రిలో మౌళిక వసుతులపై సూపర్ డెంట్ డాక్టర్ యల్లప్పతో అరా తీశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఆధికారులు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు నారాయణ స్వామి, కౌన్సిలర్లు వరధ అరవింద్, సుబ్బుతో పాటు మిగిలిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## దేవాదాయ శాఖ పొలంలో చెత్త ,చెదారం వేయకుండా చర్యలు చేపట్టండి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పోగు చేసిన చెత్తాచెదారాన్ని పంచాయతీ సిబ్బంది దేవదాయ శాఖ కు చెందిన పొలంలో వేసి ప్రజల రాకపోకులకు ఇబ్బందులు కలగజేస్తున్నారని, తక్షణమే అక్కడ ఉన్న చెత్త నిల్వను వేరే చోటుకు తరలించి, భవిష్యత్తులో అక్కడ చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని భారత చైతన్య యువజన పార్టీ ఉరవకొండ ఇంచార్జ్ బి. పవన్ కుమార్ కోరారు. శనివారం సంబంధిత వినతి పత్రాన్ని బి. పవన్ కుమార్ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవదాయ శాఖకు సంబంధించి పొలంలో పట్టణంలో సేకరించిన చెత్తాచెదారాన్ని నిల్వచేసి ప్రజలకు ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. చెత్త అక్కడ వేయడంతో వెలగొండ నుంచి పట్టణానికి రాకపోకలు సాగించే వాహనదారులతోపాటు గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. అక్కడ పోగు చేసిన చెత్తను వెంటనే మరో చోటుకు తరలించాలని, భవిష్యత్తులో ఆ ప్రాంతంలో చెత్తాచెదారాన్ని వేయకుండా పంచాయతీ సిబ్బందికి సూచించాలని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా వెంకటేశ్వర థియేటర్ పాత బజార్ వద్ద ఉన్న చికెన్ సెంటర్ ల నిర్వాహకులు కోడికి సంబంధించిన వ్యర్థాలను అక్కడే వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని బి. పవన్ కుమార్ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ ను కోరారు.



## పెన్నహెూబిలంలో అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి

**-అవినీతి ఆలయ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి భక్తాదులు మొక్కుబడిగా సమర్పించే పలు రకాల విరాళాలు, ఆలయానికి ఆదాయాన్ని చేకూర్చే వనరులను అడ్డంగా దోచేస్తున్న ఆలయ అధికారి నిర్వహణ పట్ల సత్వర విచారణ జరిపి వెంటనే ఆయనను సస్పెండ్ చేయాలని జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు బి. వెంకటేశులు, కార్యదర్శి మోపిడి వన్నూరు స్వామి డిమాండ్ చేశారు. శనివారం పెన్నోబిలం పరిసర గ్రామాలకు చెందిన కౌలు రైతులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పలు విధాలుగా సమకూరే ఆదాయాన్ని కొందరు సిబ్బందితో కలిసి ఆలయ అధికారి పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవలే నిత్యాన్నదానానికి కర్ణాటక కు చెందిన భక్తుడు విరాళంగా ఇవ్వగా అక్కడ సిబ్బంది తన వ్యక్తిగత ఖాతాకు రూ.10వేలు ఫోన్ పే ద్వారా బదిలీ చేసుకున్నట్లు సాక్ష్యంగా పేర్కొన్నారు. ఆలయంలో చోటు చేసుకున్న అవినీతి తంతు ఎన్నోసార్లు పత్రికల్లో వచ్చిన జిల్లా దేవదాయ శాఖ అధికారుల్లో కనీసం చలనం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆక్రోషం వ్యక్తం చేశారు. స్వామివారికి హుండీల రూపంలో భక్తులు సమర్పించిన కానుకుల లెక్కింపుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విమర్శించారు. స్వామి ప్రసాదం లడ్డు విక్రయాల్లో భారీ అవినీతి చోటు చేసుకున్నట్లు ఆరోపించారు. నూతన బ్రహ్మరథం తయారీకి భక్తులు సమర్పించిన విరాళాలకు, రికార్డుల్లో ఉన్న లెక్కలకు చాలా వ్యత్యాసం ఉన్నట్లు దాతలు సైతం అనుమానాలను వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. పెన్నోబిలం బ్రహ్మోత్సవాల్లో భక్తులకు కనీసం నీటి సౌకర్యం, విద్యుత్ వెసులుబాటు కల్పించలేదని దీంతో వేలాదిగా భక్తాదులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు విమర్శించారు. ఆలయ అతిథి గృహాల నిర్వహణ సక్రమంగా లేదని, అందులో రాత్రి బస చేసే భక్తులు చెల్లించే బాడుగలు రికార్డుల్లో నమోదు కావడం లేదని, అందులోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఆలయ ఆదాయాన్ని అడ్డంగా దోచేస్తున్న ఆలయ అధికారి చర్యల పట్ల సత్వర విచారణ జరిపి వెంటనే ఆయనపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కోరుతున్నట్లు జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు బి. వెంకటేశులు, కార్యదర్శి మోపిడి వన్నూరు స్వామి డిమాండ్ చేశారు. లేదంటే ఆలయ అధికారి అవినీతి తంతును జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని జిల్లా దేవాదాయశాఖ అధికారులను వారు హెచ్చరించారు.





## విద్యుత్ స్తంభాలు నాటారు..

# వైరింగ్ మరిచారు..!

### – దిష్టిబొమ్మలుగా విద్యుత్ స్తంభాలు

పామిడి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పామిడిలోని బీసీసీ రోడ్డుకు ఇరువైపులా పెద్దగా ఉన్న విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేశారు. వైరింగ్ ఏర్పాటు చేయడంలో ట్రాన్స్ కో అధికారులు అలసత్వం వహించారు. వెరసి విద్యుత్ స్థంబాలు దిష్టిబొమ్మ లుగా మిగిలిపోయాయి. పాత విద్యుత్ స్థంబాలకు ఉన్న వైర్లు పాతబడడంతో చిన్నపాటి గాలి వర్షానికే పట్టణంలో విద్యుత్ సమస్య తలెత్తుతోంది. ఎక్కడ పడితే అక్కడ విద్యుత్ వైర్లు తెగిపడిపోతున్నాయి. నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంబాలు నాటి వదిలేయడంపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. పంచాయ తీ కార్యాలయం సిబ్బంది పాత స్థంబాలకు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలనే మర మ్మతులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు. ఇది అధికారుల సమన్వయ లోపమా.. అలసత్వమా..? అని ప్రజలు విరుచుకుపడు తున్నారు. విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయగానే ప్రతి విద్యుత్ స్థంభానికి వీదిలైటు ఏర్పాటు చేస్తామని పంచాయతీ అధికారులు గొప్పలు చెప్పారు. దీనికి తోడు పట్టపగటు పలుచోట్ల విద్యుత్ వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. ఇలా పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు పెదవివిరుస్తున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్ కో, పంచాయతీ అధికారులు నూతన విద్యుత్ స్థంబాలకు వైర్లు ఏర్పాటు చేసి వీధిలైట్లు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయము నందు గల ఎపిడెమిక్ విభాగం నందు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి. డాక్టర్ ఈబి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంట్రోల్ రూము నందు టోల్ ఫ్రీ నెంబర్ 08554 277 434 నెంబర్ను ఏర్పాటు చేయడమైనదని ప్రస్తుత ము గ్రామాలలో ఎక్కువగా వాంతులు మరియు విరోచనా లతో బాధపడుతున్న వివరాలు పైన తెలిపిన ఫోన్ నెంబర్ కు రోజులో ఎప్పుడైనా ఫోన్ చేసి వారి యొక్క వివరాలు తెలుపగలరని ఈ ఫోన్ నెంబర్ నందు ఆరోగ్య కార్యాలయ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. అంతేకాక సమాచారం అందిన వెంటనే సంబంధిత వైద్య సిబ్బందికి సమాచారం పంపి తగిన వైద్యసేవలు అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు .

## అంకితభావంతో సేవలు అందించిన ఉద్యోగులకు గుర్తింపు : సిపిఓ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : అంకితభావంతో ప్రజలకు అందించిన సేవల వల్లే ఉద్యోగులకు తగిన గుర్తింపు ఉంటుందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి విజయకుమార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లో గణాంకాల అధికారిగా పనిచేస్తున్న రమేష్ పదవి విరమణ సందర్భంగా సాయి ఆరామం అతిథి గృహంలో ఘనంగా సత్కరించారు. ఉద్యోగ సంఘాల నాయకులు పలువురు ఉద్యోగులు ఈ ఆత్మీయ సత్కారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఓ మాట్లాడుతూ రమేష్ తన విధి నిర్వహణలో అంకితభావంతో నిబద్ధతతో క్రమశిక్షణతో నిజాయితీగా పనిచేసి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ ఒక మైలురాయి వంటిది అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, బంధువులు శాలువాలు పూలమాలలతో రమేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీ ప్రకాష్, ఏ పీ ఆర్ ఓ ఫక్రుద్దీన్, మాజీ ఎన్జీవో నాయకులు నరసయ్య, వైఎస్ ఓ పద్మావతి, ఎస్ ఓ అంజాద్ తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో ఏఎస్‌డబ్ల్యూఓ పక్కీరయ్య సేవలు ఆదర్శనీయం

### – పదవీ వీరమణ సభలో సాంఘిక సంక్షేమశాఖ జెడి మదుసూదన్‌రావు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వార్డెన్ నుంచి ఏఎస్‌డబ్ల్యూవోగా 38 ఏళ్ల పాటు సాంఘిక సంక్షేమ శాఖలో పకీరయ్య అందించిన సేవలు తోటి అధికారులకు, ఉద్యోగులకు ఆదర్శనీయమని ఆ శాఖ మధుసూదన్‌రావు కొనియాడారు. తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవో పనిచేస్తున్న పకీరయ్య పదవీ విరమణ సభను శనివారం నగరంలోని సాంఘిక సంక్షేమ శాఖ భవన్‌లో జెడి మధుసూదన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఏఎస్‌డబ్ల్యూవోలు, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని ఏఎస్‌డబ్ల్యూవో పకీరయ్యతో కలసి పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. అనంతరం జెడి మధుసూదన్‌రావు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖలో ఉద్యోగం చేయడం ఆ వ్యక్తి అదృష్టమన్నారు. పకీరయ్య సాంఘిక సంక్షేమశాఖలో గ్రేడ్ 2 వార్డెన్‌గా చేరి తరువాత గ్రేడ్ 1 వార్డెన్‌గా పదోన్నతి పొందారన్నారు.ఆ తర్వాత గ్రేడ్-1 వార్డెన్ నుంచి ఏఎస్‌డబ్ల్యూవోగా పదోన్నతి పొంది ప్రస్తుతం పదవీ విరమణ పొందుతున్నార న్నారు. పకీరయ్య సౌమ్యుడు,మృదుస్వభావి అన్నారు. విధి నిర్వహణలో ఎన్ని ఒడిదుడుకులు, ఒత్తిళ్లు ఎదురైన ఏ రోజు కొపగించుకోవడం, విసుగుక్కోవడం చూడలేదని, ఎప్పుడు ఆయన తన విధులను కొద్దిగా ఆలస్యమైన సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం పకీరయ్య శేషజీవితం ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు.

అనంతరం పదవీ విర మణ పొందిన ఏబీసీడబ్ల్యూవో పకీరయ్య మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖలో ఉద్యోగం రావడంతోనే నేను, నా కుటుంబం ఈ రోజు ఈ పరిస్థితులోఉన్నామని తెలిపారు. సాంఘిక సంక్షేమలో ప్రతి ఉద్యోగి, అధికారి విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి శాఖకు మంచి పేరు, ప్రతిష్ట పెంచాలని కోరారు. హస్టల్లో చదువుతున్న పిల్లలను తమ సొంతపిల్లలుగా చూసుకోవాలని సూచించారు. ఇంతకాలం తనకు సహకరించిన సాంఘిక సంక్షేమ శాఖ డి.డి, ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్లు, కార్యాలయ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏఎస్‌డబ్ల్యూవో పకీరయ్యను జెడి, ఏఎస్‌డబ్ల్యూవోలు, కార్యాలయం సిబ్బంది పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సభలో ఏఎస్‌డబ్ల్యూవోలు దామోదర్‌రెడ్డి, రామ్మోహన్, రాధిక, కార్యాలయ సూపరిండెంట్‌లు వెంకటలక్ష్మి, రవికాంత్, ఏఎస్‌వోరాజేష్, అన్వర్‌బాషా, వార్డెన్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాము నాయక్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిపత్రి కూచిపూడి కళాకారిణులు

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు జిల్లాకు గర్వకారణం

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం మేజర్ న్యూస్ : తాడిపత్రికి చెందిన కూచిపూడి కళాకారిణిలు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కావడం అనంతపురం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శనివారం తాడిపత్రి పట్టణంలోని వందన డాన్స్ అకాడమీకి చెందిన కూచిపూడి కళాకారిణిలైన సాయి మైత్రి, జ్యోషిత, వర్షిని, నవ్య, సాహిత్య, నిహారిక అనే ఆరుగురు విద్యార్థినీలు అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కూచిపూడి కళాకారిణులను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి కళలో నిష్ణాతులైన ఆరుగురు విద్యార్థినీలు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్ నాథ్ వద్ద మైనస్ 2 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూచిపూడి డాన్స్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. మరిన్ని రికార్డులు నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో కైలాస పర్వతం (మౌంట్ కైలాస్) వద్ద కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించేందుకు తాము సన్నద్ధం కావడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాశీలో కూడా కూచిపూడి నృత్యం ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థినీలను అభినందించడం పట్ల జిల్లా కలెక్టర్ కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్డివో షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# పేట్రేగిపోతున్న ఇసుకాసురులు..!

**మొదటి పేజీ తరువాయి**

అలాగే తారురోడ్డుపై చాలాచోట్ల ఇసుక రాలడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నారు. అంతేకాకుండా గాలికి ఆ ఇసుక రేణువులు కళ్లల్లో పడి అమాయకపు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**దారి ఏర్పాటుకు రాళ్లు సిద్ధం..**

పెన్నానదిలో నుంచి ఇసుకను అక్రమంగా తరలించేందుకు దారి ఏర్పాటుకు రాళ్లు సైతం సిద్ధం చేసుకున్నారు. టిప్పర్లు తిరగడం వల్ల వచ్చే దుమ్ముతో పంటలు సైతం నాశనమవు తున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆఖరికి తమ బాధలు చెప్పుకునేందుకు సైతం ఇల్లూరు, కల్లుమడి ప్రజలు భయం తో వెనక్కు జంకడం కలచివేస్తోంది. ఇసుకాసురులు దౌర్జన్యంకు ఈ సంఘటనలుఅద్దంపడుతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

**సెబ్ అధికారుల దాడులు, టిప్పర్లు సీజ్**



ఇసుక అక్రమ రవాణాపై సెబ్ అధికారులు శనివారం ఉదయం దాడులు నిర్వహిం చారు. దాదాపు 18 టిప్పర్లలో ఐదు టిప్పర్లను సెబ్ అధికారులు సీజ్ అయ్యారు. మూడు టిప్పర్లను శింగనమల పోలీసు స్టేషన్కు, రెండు టిప్పర్లను గార్లదిన్నె పోలీసు స్టేషన్కు అప్పగించారు. ఆయా మండలాల పరిధిలో ఉన్న టిప్పర్లను ఆయా పోలీసు స్టేషన్లకు అప్పగించినట్లు సెబ్ అధికారులు పేర్కొన్నారు. అయితే ఇసుకను లోడ్ చేస్తున్న జేసీబీలు మాత్రం ఆచూకీ లేకపోవడం గమనార్హం. అయితే ఓ కేసు అవుతుంది.. ఫైన్ కట్టి మళ్లీ ఇసుకను తరలిస్తామంటూ టిప్పర్ యజమానులు బాహాటంగా మాట్లాడడం విశేషం.

# టీడీపీలోకి చేరిన వైస్ ఎంపీపీ



పామిడి, మేజర్ న్యూస్ : మండల వైస్ ఎంపీపీ కాయల మహేష్ వైసీపీని వీడి గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సమక్షంలో టీడీపీ గూటికి చేరారు. శనివారం వైస్ ఎంపీపీ కాయల మహేషు కండువా కప్పి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ వీరాంజనేయులు సోదరుడు మాజీ కౌన్సిలర్ రామాంజనేయులు తన కుమారులతో పాటు అనుచరులతో టీడీపీ లోకి చేరారు. ఎమ్మెల్యే జయరాంను పార్టీలోకి చేరుతున్న నాయకులు గజమాలతో సత్కరించారు. తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలపర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**కష్టపడిన కార్యకర్తలకు సముచితస్థానం : గుమ్మనూరు ఈశ్వర్**

తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్షించారు. ఎన్నికల సంగ్రా మంలో వైసీపీ నాయకుల ఒత్తిళ్లుకు తలొగ్గకుండా టీడీపీ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా శ్రమించారన్నారు. అలాంటి కార్యకర్తలకు ఎప్పటికైనా గుర్తింపు ఉంటుం దన్నారు. త్వరలోనే అందరికీ కొలువులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ పండుగలా చేపట్టాలి

## - మండల కన్వీనర్ మల్లి రెడ్డి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీని నెరవేరుస్తున్న సందర్భంగా జులై ఒకటిన చేపట్టనున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పండుగల చేపట్టాలన బుక్కపట్నం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మల్లి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం పించనర్లకు పెంచిన మొత్తం తో పాటు ఏప్రిల్ నెల నుండి జులై తో కలిపి మొత్తం 7000 రూపాయలను పింఛన్ లబ్ధిదారులకు అందిస్తున్నారు. కాబట్టి ఈ కార్యక్రమాన్ని మండలంలోని పంచాయతీ కేంద్రాలలో తెలుగుదేశం జనసేన భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మల్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా ప్రధానోపాధ్యాయుడి పదవీ విరమణ.. సన్మాన సభ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాప్తాడు ప్రధానోపాధ్యాయులు బుటారి నరసింహులు ఈనెల 30న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వారికి శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థుల మధ్యన ఘనమైన సత్కార సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాఘవ రెడ్డి రీజినల్ జాయింట్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ కడప వారు విచ్చేసి బి నర్సింలు ని శాలువాతో సత్కరించి వారు ఉపాధ్యాయ లోకానికి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటలకు రాప్తాడు సర్పంచ్ తిరుపాల్, తెలుగుదేశం మండల కన్వీనర్ కొండప్ప విచ్చేసి బి నరసింహులు ని సత్కరించారు. కార్యక్రమానికి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సాంబశివ అధ్యక్షత వహించి పాఠశాల అభివృద్ధికి బి నరసింహులు చేసిన సేవలను కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున కుల్లాయప్ప ప్రధానోపాధ్యాయులు బి నర్సింలు ని వారి సతీమణి రేణుకని శాలువాతో పూలమాలతో సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ వారిరువుని పూలమాలతోనూ శాలువాతోనో , జ్ఞాపికతో సత్కరించారు. ప్రతి ఒక్కరు నరసింహులు విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులకు చేసిన సేవలను కొనియాడారు. చివరగా ప్రధానోపాధ్యాయులు ని వారి కుటుంబాన్ని బ్యాండ్ మేళాలతో ఇంటికి చేర్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు సాయి ప్రసాద్, అర్షద్, గోపాల్ రెడ్డి, రోజారమణి, రాజేశ్వరి, సుధామణి, పీడీలు కేశమూర్తి, రాజశేఖర్ రెడ్డి, మిగతా ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# నిజాయతీ అధికారుల సేవలు అవసరం..

## - డిఆర్డిఏ పిడి నరసయ్య



పుట్టపర్తి మేజర్ న్యూస్: నిజాయితీ అధికారుల సేవలు ప్రజలకు మరికొంత కాలం అవసరమని శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్డిఏ పిడి నరసయ్య పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో డిపీఎం గా పనిచేస్తున్న రమణప్ప పదవి విరమణ పొందుతున్న సందర్భంగా శనివారం ఆర్వి జానకిరామయ్య కళ్యాణ మండపంలో జరిగిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పిడి నర్సయ్య మాట్లాడుతూ నిజాయితీగా పని చేస్తున్న అధికారుల సేవలు మరికొంత కాలం అవసరమని పేర్కొన్నారు. దాదాపు 30 సంవత్సరాల పాటు డీఆర్డీఏలో పనిచేసిన రమణప్ప ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలతో పాటు ఉద్యోగులతో సఖ్యతగా ఉన్నారని, తన చిరుకాల మిత్రుడైన రమణప్ప పదవి విరమణ పొందుతుండడం ఒకవైపు బాధగా ఉన్న ఉద్యోగరీత్యా పదవీ విరమణ ఎప్పటికైనా తప్పదన్నారు. అంతకుము నుపు అనంతపురం డిఆర్డిఏ కార్యాలయ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల పాటు రమణప్ప డిఆర్డిఏ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లా మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన డిఆర్డిఏ ఉద్యోగులతో పాటు కర్నూలు జిల్లాకు చెందిన డి ఆర్ డి ఏ ఉద్యోగులు రమణప్ప పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవ ముసుగులో అక్రమాలు..!

**- సేవాభారత్ ట్రస్ట్ నిర్వాకం - సేవల పేరుతో అక్రమాలు - రాయదుర్గం పట్టణంతో పాటు ఇతర ప్రాంతాలలో వ్యవహారం**






అనంతపురం, మేజర్ న్యూస్ : రాయదుర్గం ప్రాంతంలో కొందరు అక్రమార్కులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నట్లు నగరంలోని పలువురు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన సేవా సంస్థలు సేవ పేరుతో అమాయకమైన ప్రజలను మభ్యపెట్టి వారిని మోసం చేస్తున్న తీరు తీవ్ర దుమారం లేపుతోంది. ఎలాంటి అనుమతులు ఎలాంటి సేవా కార్యక్రమాలను చెయ్యకుండా తాము నిర్వహించే సేవా సంస్థ ముసుగులో నిరాశ్రయులకు వృద్ధులకు అనాథ పిల్లలకు వసతితో కూడిన భోజనం అందిస్తున్నామని మాయ మాటలు చెప్పి తీవ్ర స్థాయిలో ప్రచారాలు చేస్తున్నారు. అమాయకమైన ప్రజలను మోసం చేస్తూ లక్షల డబ్బులను వెచ్చిస్తున్నారు. కేవలం కొద్ది మందికి మాత్రమే సేవ చేసినట్లు ఆర్భాటపు ప్రచారాలు చేసి ఫోటోలను ఆన్లైన్ అప్లోడ్ చేస్తూ అక్రమంగా యథేచ్ఛగా చందాలు వసూలు చేస్తున్నారు. ఇది అక్రమ సంపాదనకు ఒక సులువైన మార్గంగా తయారైంది. జిల్లాలోనే అత్యంత పేరుగాంచిన రాయదుర్గం ప్రాంతంలో సేవా మార్గం పేరుతో బియ్యం బాలు నూనె డబ్బు దుస్తులు చందాలను సేకరించి వాటిని బహిరంగ మార్కెట్లో యదేచ్ఛగా అమ్ముకుంటున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా సమీపంలో ఉన్న షాపూర్ కేంద్రంగా 6 టాటా ఏస్ ఆటోలను మాట్లాడి వాటికి ప్రతినెల రూ. 3000లు ప్రకారం అద్దెకు మాట్లాడి రాయదుర్గం పట్టణంతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో వాటిని తిప్పుతున్నారు. ఈ వ్యవహారం గత రెండేళ్ల నుంచి ఎలాంటి అడ్డు అదుపు లేకుండా యథేచ్ఛగా సాగిపోతోంది. అక్రమాల పుట్టగా మారిన సేవ కార్యక్రమాల ముసుగులో కొందరు వ్యవహరిస్తున్న తీరు అత్యంత ప్రశ్నార్థకంగా మారింది. పేదల మాటున లక్షలకు పడగలెత్తుతున్న వైనం జిల్లాలో పెద్ద ఎత్తున సాగుతోందని ఆరోపిస్తున్నారు. పట్టణానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి సేవ్ భారత్ ట్రస్ట్ పేరుతో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను కట్టుకొని ఆటోలలో తిరుగుతూ యదేచ్ఛక వసూళ్లకు పాల్పడుతున్నాడు. ఆటోలలో చూపిన చిరునామాకు సంబంధించిన లేఅవుట్ మొత్తం రాయదుర్గం పట్టణం అంతా వెతికిన కనిపించదు. కేవలం ఫ్లెక్సీలో మాత్రమే ఆ చిరునామా కనిపిస్తుందంటే ఇక్కడ జరిగే మోసం ఏపాటిదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. రాయదుర్గం పట్టణం తో పాటు పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా, షాపూర్, సిమొగ్గ, జోల్దాల్, హొస్పేట, కుడ్లిగి, బళ్ళారి, చిత్రదుర్గ గుంతకల్లు ఆదోని ఉరవకొండ తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నిధులను సేకరిస్తున్నారని వాటిని తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. సేవ మార్గం ద్వారా ఇలా ప్రజలను మోసం చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వీరి వ్యవహారం ఆరు పూలు మూడు కాయలుగా యదేచ్ఛగా సాగిపోతోంది. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని రాయదుర్గం ప్రజలు కోరుతున్నారు.

# నగరపాలక సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం

## నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ అభిరుద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. నగరపాలక కార్యాలయంలో పనిచేస్తూ పదవీ విరమణ చేసిన నలుగురు సిబ్బందికి శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మేయర్ మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి ,అడిషనల్ కమిషనర్ హరిబాబులతో కలసి పాల్గొని పదవి విరమణ చేసిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ నగలపారక సంస్థ అభిరుద్ధికి పదవి విరమణ చేసిన 4 ఉద్యోగులు ఎనలేని సేవలు అందించారన్నారు విధి నిర్వహణలో వారు చేసినటువంటి సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు.పదవి విరమణ చేసిన సీనియర్ అసిస్టెంట్ పద్మాలత,ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది విజయ్ కుమార్,రామయ్య,పిహెచ్ వర్కర్ నాగమ్మ ల శేష జీవితం ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారుల తోపాటు పలు విభాగాల సిబ్బంది,ఉద్యోగులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పే తుది తీర్పు

**-రాజీమార్గములో ఇరువురికి న్యాయం జరుగుతుంది**
**-మండల న్యాయ విజ్ఞాన సదస్సు చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జాతీయ మెగా లోక్ అదాలత్లో ఇచ్చే తీర్పే తుది తీర్పు అవుతుందని, రాజీమార్గమే రాజ మార్గమని, ఇరువురికి సమ న్యాయం జరుగుతుందని మండల న్యాయ విజ్ఞాన సదస్సు చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి, జూనియర్ సివిల్ జడ్జ్ రమ్య సాయి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అవధాని మురళీ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి మాట్లాడుతూ ఈ జాతీయ మెగా లోక్ అదాలతో కార్యక్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులోను, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోను, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోను నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొత్తం ఈ లోక అదాలతో 109 కేసులు పరిష్కారం కావడం జరిగిందని తెలిపారు. ఇందులో బ్యాంకు రుణాలు 3(12 లక్షల 81 వేలు), బిఎస్ఎన్ఎల్ కేసులు 3 (రూ.4,053), సివిల్ కేసులు 3(రూ. 8 లక్షలు), గొడవ కేసులు 54, ఇసుక రవాణా కేసులు7(రూ.15,000), భరణం కేసులు 3 (రూ.16 లక్షలు), చెక్ బౌన్స్ కేసులు 01,(రూ.2,50,000), పెట్టి కేసులు 35 (రూ.2,23,020) వెరసి109 కేసులు పరిష్కారం కావడం జరిగిందని వారు తెలిపారు. ఈ లోక్ అదాలత్ విజయవంతం చేసిన కక్షిదారులకు, బార్ అసోసియేషన్ కు, సీనియర్, జూనియర్ న్యాయవాదులకు, లోక్ అదాలత్ సభ్యులకు, కోర్టు పరిధిలోని పోలీస్ శాఖకు వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమూర్తి, లోక్ అదాలత్ సభ్యులు వీరాంజనేయులు, మహబూబ్ జాన్, భాస్కర, గోపికృష్ణ, బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

### చేనేత సమస్యలను

## సత్వరమే పరిష్కరించండి

**- జాతీయ చేనేత సభ్యురాలు సంకారపు జయ శ్రీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ వారి జీవన అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరుతూ జాతీయ చేనేత సభ్యురాలు సంకారపు జయ శ్రీ శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ ఎమ్మెల్యే, చేనేత జౌళి శాఖ మంత్రి సవితకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల చేనేత జౌళి శాఖ మంత్రిగా సవిత పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు కూడా వారు తెలియజేశారు. అనంతరం జయశ్రీ తో పాటు పలువురు చేనేత నాయకులు ధర్మవరం చేనేత పరిశ్రమ, పరిశ్రమను నమ్ముకున్న చేనేత కార్మిక పరిస్థితులను సవితకు పూర్తిగా వివరించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో చేనేత పరిశ్రమ పూర్తి కుంటపడిపోయిందని, వారి జీవన విధానం ప్రశ్నార్థకంగా మారిందని వారు తెలియజేశారు. ఇప్పటికైనా చేనేత పరిశ్రమను ఆదుకుంటూ, చేనేత కార్మికులకు సరైన న్యాయం చేయాలని వారు కోరారు. స్పందించిన మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ వారు చేనేత పరిశ్రమ పైన, వాటి స్థితిగతులను నాకు తెలపడం జరిగిందని, తప్పకుండా ధర్మవరం చేనేత పరిశ్రమను చేనేత కార్మికులను ఆదుకుంటూ వారి జీవన అభివృద్ధికి తల వంతు కృషిని చేస్తానని హామీ ఇచ్చారు. ధర్మవరంలో పూర్వ వైభవం తెచ్చేలా ప్రభుత్వంతో చర్చించి, కావలసిన నిధులను కూడా సమకూర్చుతానని వారు తెలిపారు. అంతేకాకుండా ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం చేనేత ప్రతినిధి జయశ్రీ, సమన్వయంతో ధర్మవరం చేనేతలకు తప్పనిసరిగా న్యాయం సమకూర్చేలా నిరంతరం తాను కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. అనంతరం జయశ్రీ తో పాటు ధర్మవరం చేనేత నాయకులు మరోసారి మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం పార్థసారథి, తదితర చేనేత నాయకులు పాల్గొన్నారు.

### మంత్రిని కలిసిన ప్రైవేట్

## పాఠశాలల కరస్పాండెంట్లు



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను గోరంట్ల మండల ప్రైవేటు స్కూళ్ల కరస్పాండెంట్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పెనుకొండలోని ఆమె కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మీ ప్రాతినిథ్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చేందాలని, భవిష్యత్తులో మీరు ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఈ సందర్భంగా అకాంక్షించడం జరిగింది. సవితమ్మ వారితో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మీరు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాన్టిస్సోరి కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి, బ్రాడ్‌వే స్కూల్ కరస్పాండెంట్ గౌస్, ఉదయకిరణ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ మధు, నారాయణ స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మిపతి, వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి - రూట



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వెనుక బడిన తరగతులు మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మను పెనుకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ కె ఫైరోజ్ అహ్మద్ కలిసి రాబోయే మెగా డిఎస్సీలో ఉర్దూ ఉపాధ్యాయ ఎస్జీటి మరియు స్కూల్ అసిస్టెంట్ పోస్టులన్ని భర్తీ చేయాలని వినతిపత్రంను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో జెడ్పి ఉన్నత పాఠశాలలు మరియు మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలల ఉర్దూ మీడియం సబ్జెక్టు టీచర్లు లేక అనేక విద్యార్థులు సమస్యలతో సతమత మవుతున్నారని, వేలల్లో ఉర్దూ మాద్యములో డిఇడి/బిఇడి అభ్యర్థులు కూడా డిఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. కావున రాబోయే మెగా డిఎస్సీలో అన్ని ఉర్దూ పోస్టులు ఎస్జీటి, ఎస్‌హెచ్ పోస్టులు డిరిసర్వ్ చేసి అన్ని పోస్టులు ఓపెన్ కెటగిరితో నింపాలని కోరడం జరిగింది. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో సంప్రదించి సమస్యలను పరిష్కరించాల్సిందిగా సవితమ్మను కోరారు. ఈ కార్యక్రమంలో రూట సభ్యులు సాధిక్‌వలి, ముసిఉల్లా, యాకూబ్, ఆరిఫ్ అలి తదితరులు పాల్గోన్నారు.

## ఈవీఎం యంత్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని మార్కెట్ యార్డులో గల భద్రపరిచిన ఈవీఎం లను కలెక్టర్ అరుణ్ బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల తర్వాత భద్రపరిచిన ఈవీఎం లను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా పరిశీలించాలన్న ఉత్తర్వులు మేరకు తాను రావడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ నాయకుల సమక్షంలో చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి అక్కడి వివరాలను ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి ద్వారా తెలుసుకున్నారు. భద్రత పట్ల మరింత చొరవ చూపాలని డి.ఎస్.పి శ్రీనివాస్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో రమేష్ సీఐ సుబ్రహ్మణ్యం, పుట్టపర్తి ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం

**- డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ టి సేల్వియా సాల్మాన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం అవుతుందని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ టి సేల్వియా సాల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పిసి అండ్ పి ఎన్ డి వై యాక్ట్ పై సబ్ డిస్టిక్ లెవెల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 11 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని అందులో రెండు ప్రభుత్వ ఆసుపత్రులలో 9 ప్రైవేట్ సెంటర్లలో ఉన్నాయని తెలిపారు. ఈ స్కానింగ్ సెంటర్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం ఆడపిల్లలు అయితే అని తెలిస్తే అబార్షన్ చేయడం లాంటివి చట్ట వ్యతిరేకమని తెలిపారు. అటువంటి వాటిని చట్టపరంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పుట్టపర్తి నుంచి బాబా ఫక్రుద్దీన్ జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ పర్యవేక్షణలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఏరియా హాస్పిటల్ వైద్యులు, టూ టౌన్ సిఐ అశోక్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ శైలజ, వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, సురేష్ నాయక్, శ్రావణి, రోటరీ క్లబ్ అధ్యక్షులు జయ సింహా, అన్నమయ్య సేవా సమితి పొరాళ్ళ పుల్లయ్య, అయ్యప్ప సేవా కమిటీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ పార్థసారథికి ఘనంగా స్వాగతం





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** హిందూపూర్ ఎంపి బికే పార్థసారథికి బెంగళూరు ఎయిర్ పోర్ట్ నందు తేదేపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అయన హిందూపూర్ పార్లమెంట్ స్థానానికి తేదేపా అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించడం జరిగింది. పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం అనంతరం పెనుగొండ విచ్చేస్తుండగా గోరంట్ల తేదేపా నాయకులు పెద్ద ఎత్తున ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. పార్థసారథి జిందాబాద్, చంద్రబాబు జిందాబాద్, లోకేష్ జిందాబాద్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా జిల్లా కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి, రాష్ట్ర వాల్మీకి సంఘ కార్యవర్గ సభ్యులు బెల్లాల చెరువు చంద్ర, నియోజకవర్గం మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఫిరోజే బాషా, మాల్లపల్లి పంచాయితీ అధ్యక్షులు శ్రీధర్, నిలకంఠ రెడ్డి, నాగేంద్రతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మకు శుభాకాంక్షల వెల్లువ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని మడకశిర రోడ్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమం ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం నేత జోలి శాఖామంత్రి ఎస్ సవితమ్మకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో మంత్రి ఎస్ సవితమ్మ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. అంతేకాక పలు సమస్యలను పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుండి నియోజకవర్గమే కాకుండా జిల్లా వ్యాప్తంగా అధికారులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల కార్యకర్తలు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే ఈరన్న, కుమారుడు డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఫ్లెక్సీలపై పగబట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు సంబం ధించిన ఫ్లెక్సీ బోర్డుల ను గుర్తు తెలియని వ్యక్తులు చింపి వేసి నట్లు తెదేపా నాయకుడు చిట్టి పాల రాజారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తెలిపిన వివరాల మేర కు..నల్లమాడ క్రాస్ లో ని తన ఇంటి సమీపం లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు సింధూర రెడ్డిల ఎన్ని కల సమయంలో ఏర్పాటు చేయడమై నదన్నారు. అయితే ఉన్నపలంగా శుక్రవారం రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీ పైన ఉన్న మా ఫోటోలను దురుద్దేశ పూర్వకంగానే చింపి వేశారని ఆవేదన వ్య క్తం చేశారు. ఇలాంటి వ్యక్తుల పట్ల పోలీసు లు అప్రమత్తం గా ఉండాలని కోరారు. అదేవిధంగా ఈ ఘట నకు పాల్పడిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పీజీ సెట్‌లో 146 ర్యాంక్ సాధించిన విద్యార్థిని హరిత..



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఏపీ పీజీ సెట్ 2024 ప్రకటించిన ఫలితాల్లో మండలంలోని తుమ్మ లకుంట్లపల్లి గ్రామానికి చెందిన పచ్చార్ల హరి త సైకాలజీలో 146 ర్యాంక్ తో ఉత్తీర్ణ సాధించినట్లు తల్లి దండ్రులు శనివారం తెలిపారు. జూన్13న నిర్వహించిన పీజీ సెట్ ఎంట్రన్స్ టెస్ట్ విద్యార్థిని పచ్చార్ల హరిత రాయడం జరిగింది. వెలువడిన ఫలితాల్లో (39 మార్కు లతో)146 ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరి చిన ట్లు తెలిపారు. ఎంయస్సీ సైకాలజీ (మనస్తత్వశాస్త్రం)కోర్సు ప్రవేశానికి అర్హత సాధించడంపై తల్లి దండ్రులు పచ్చార్ల ఆంజనేయులు నాయు డు, పార్వతి,కుటుంబ సభ్యులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : అల్ట్రా విజన్ ఐ కేర్ హాస్పిటల్స్ డాక్టర్ బొగ్గు సురేష్ సారథ్యంలో శనివారం మండల కేంద్రంలోని 'మా' మెడికల్స్ ఫిరోజ్ ఆధ్వ ర్యంలో నిర్వహిం చిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నల్లమాడ, ఓ.డి చెరువు, అమడగూరు, గోరంట్ల మండలాల నుంచి కంటి సమ స్యలు ఉన్న 133 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో శస్త్ర చికిత్సలకు అవ సరమైన 26 మందికి పుట్టపర్తి లోని సత్యమ్మ గుడి సమీపంలోని అల్ట్రా విజన్ ఐ కేర్ హాస్పిటల్ నందు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించ నున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుధాకర్, రాజేష్, అనిత, అమృత వర్షిని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ అసిస్టెంట్ సేవలు ఎనలేనివి

### – పదవీ విరమణ సందర్భంగా పలువురు వక్తలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని గౌను పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రికార్డు అసిస్టెంట్ గా పనిచే స్తున్న గడ్డం నరసిం హులు శనివారం పదవి విరమణ చేశారు . సందర్భంగా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యా యులు రికార్డ్ అసిస్టెంట్ నరసిం హులును పూలమా లలు వేసి దృశ్యాల వులతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ రికార్డ్ అసిస్టెంట్ నరసింహులు సేవలు ఎనలేనివని ఆయన పిల్లలకు చేసిన సేవలు అమోఘంగా ఉన్నాయని కొనియాడారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యుల మధ్య ఆయు రారోగ్యాలతో సుఖసం తోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



# చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**కదిరి, మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల అనుగు ణంగా రైతులు చిరు ధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం కదిరి పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో సారవంత మైన నెలలు వేరుశనగ సాగు విపరీతమైన టువంటి చేయడం వల్ల భూసారం నశించి పోయిందన్నారు. ఇప్పుడు రైతులు వేరు శనగ వేసి పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేరుశ నగ సాగు చేస్తే రైతు లకు కనీసం పెట్టుబ డులు కూడా రావడం లేదని, దీనితో రైతులు పంటలు పెట్టడం మానేస్తున్నారన్నారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణం పరిస్థి తులు దృష్టిలో ఉంచు కొని జిల్లాలో రైతులు చిరుధాన్యాలు సామ లు ,కొర్రలు, అరకలు , అండు కొర్రలు, పంట లు వేసుకోవాలని ఆయన సూచించారు.ఈ పంటలు సాధారణ వర్షపాతం ఆయన అది దిగుబడి సాధ్య మవుతుందని పెట్టు బడి కూడా ఎక్కువగా ఉండదని ఆయన తెలిపారు. సమాజం లో ప్రజలు చిరుధా న్యాల వాడకం పై ఈ మధ్యకాలంలో అవ గాహన చాల పెరిగిం దన్నారు.చిరుధాన్యాల ఆహారాలు ప్రాధాన్యత బాగా పెరిగిందని తెలిపారు. రైతులు ఇక దిగుబడి కోసం వివిధ కంపెనీల



చెప్పే అధిక మవుతాదుల రసాయ నాలు పంటలు ఉత్పత్తి చేస్తున్నారని వాటిని ప్రజలు వాడడం వల్ల అనారోగ్యానికి గురి అవుతున్నారని చిన్నతనంలోనే పిల్లలను షుగర్ ,బిపి, క్యాన్సర్ వంటి వ్యాధులకు ప్రజలు బలవుతున్నారని వాపోయారు. మన ప్రాంతంలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున ఎక్కువ మంది రైతులు వేల అడుగుల బోర్లు వేసి నీటిని తోడేస్తున్నారు అని రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో విపరీతమైన నీటి సమస్య ఎదురవుతుందని తెలిపారు. దీని కారణంగా ఈ ప్రాంతం లో అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాలు , ప్రకృ తి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి తెలి పారు. చిరుధాన్యాలు సాగు చేయాలనుకునే రైతులకు సాగు విత్త నాలు తక్కువ ధరకే అందిస్తామని ఆయన తెలిపారు. కావలసిన వారు గర్ల్స్ కాలేజీ ఎదురుగా ఉన్న తమ కార్యాలయము లోని నాగేంద్ర 90001 70937, చంద్ర శేఖర్ రెడ్డి 94403 38676 సంప్రదించవచ్చని తెలిపారు.

## ఎస్ ఏ మునాఫ్ (కోహినూర్) పదవీ విరమణ కార్యక్రమం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణానికి చెందిన ఉర్దూ ఉపా ధ్యాయులు ఎస్ అబ్దుల్ మునాఫ్ శని వారం పదవి విరమణ మహోత్సవం హిందూ పురం రూరల్ మండ లం లోని చౌలూరు ప్రాథమిక పాఠశాల యందు ఘనంగా నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమా నికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జరీన్ తాజ్ అధ్య క్షత వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నరసింహ మూర్తి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెన్నూరు తాహెర్ వలి, బాబా ఫక్రుద్దీన్, ఈ ఎండి రఫీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మునాఫ్ సార్ ప్రాథమిక విద్యకు చేసిన కృషిని యుటి ఎఫ్ నాయకునిగా ఉపాధ్యాయులకు చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయు రారోగ్య, ఐశ్వర్యాలతో, సుఖంగా ఉండాలని వక్తలు తెలియజే శారు. అనంతరం ఆయనను పూల మాలలు వేసి దృశ్యాల వులతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఖాజా, గౌస్ , అనీష్, మమత, సుజాత, ఇమ్రాన్, హబీబ్, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికులను సంఘటితం చేసి పోరాటాలు కొనసాగించాం

### – నూతన సిఐటియు పట్టణ కమిటీ ఎన్నిక



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని ఎన్జీవో హోం నందు శనివారం సిఐటియు పట్టణ మహాసభ నిర్వహిం చారు. ఈ మహాసభకు ముఖ్య వక్త గా హాజ రైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివిల్ నరసింహులు పాల్గొ న్నారు. అయన మాట్లాడుతూ సిఐటి యు ఐక్యత పోరాటం అనే నినాదంతో అన్ని రంగాల కార్మికులను ఐక్యం చేస్తూ అనేక పోరాటాలను నిర్వహిం చిందన్నారు కేంద్రం లోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి లేబర్ కోడ్ పేరుతో కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. కార్మికులు, ప్రజల మధ్య మత విద్వే షాలు రెచ్చగొడుతూ చేసిన నీచమైన రాజకీయాలకు దేశ ప్రజలు ఈసారి జరిగిన ఎన్నికల్లో బుద్ధి చెప్పారన్నారు. ఏక పార్టీ ప్రభుత్వం ఏర్పా టు చేస్తామని బీరాలు పలికిన బిజెపికి ప్రజ లు సంకీర్ణ ప్రభుత్వం వైపు లాగి పడేసింద న్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగులు పట్ల అనుసరించిన నియం తృత్వం విధానాలకు ప్రజలు తగిన గుణపా ఠం చూపించారన్నారు ఐక్యం చేసి పోరాడా ల్సిన కర్తవ్యాన్ని సిఐటియు తీసుకుంద ని తెలిపారు. అనం తరం సిఐటియు పట్టణ కమిటీని 23 మందితో ఏర్పడి, కన్వీనర్ గా ఎస్. జగన్ మోహన్ కో కన్వీన ర్లుగా రామ్మోహన్, ముస్తాక్, మాబునిస మిగతా 19 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# దినకర్మకు హాజరైన మాజీ మంత్రి పల్లె

కదిరి (అమడగూరు), మేజర్ న్యూస్ : మండలపరిధిలో ని కందుకూరుపల్లి గ్రామా నికి చెందిన టిడిపి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కమ్మల సుబ్బయ్య సతీమణి రమణమ్మ దిన కర్మ కు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిమాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజర య్యారు. ఆమె సమాదికి, చిత్రప టాని కి పూల మాలలు వేసి నివాళులు అర్పించా రు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆ కుటుంబానికి టీడీపీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. ఏ కష్టం వచ్చినా పిలిస్తే పలుకుతానని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. సుబ్బయ్య కుమారుడు యుగంధర్ కు ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కృష్ణమూర్తి , మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి ,తెలుగు యువత నాయకుడు శ్యామ్ బాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలే నాయ క్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు , మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి ఓడి చెరువు టిడి పి మండల కన్వీనర్ జయచంద్ర , మాజీ



కన్వీనర్ కేశవ్ రెడ్డి , మాజీ ఎంపిపి బ్రహ్మానంద రెడ్డి, వెంకట రెడ్డి, నంజప్ప,రాజారెడ్డి , నాగేంద్ర రెడ్డి, గాయత్రి, భాస్కర్, జయ, రవి, ఈశ్వర్ రెడ్డి, బోడెప్ప, టీడీపీ నాయకులు , కృష్ణారెడ్డి ,కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# సజావుగా సాగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశం



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పురపాలక సంఘం భవనంలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం సజావుగా జరిగింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ లు బలరామిరెడ్డి,పి ఎస్ జబివుల్లా, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. అజెండాలో పొందుపరిచిన మొత్తం 26 అంశాలతో కూడిన ప్రతిపాదన పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపినట్లు, సభ్యులు ఎటువంటి అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంతో అన్ని అంశాలు ఆమోదించినట్లు చైర్ పర్సన్ ఇంద్రజ ప్రకటించారు. సమావేశం జరుగుతున్న సందర్భంలో తమ తమ వార్డులలో సమస్యలను కౌన్సిల్ దృష్టికి కౌన్సిలర్లు తీసుకొచ్చారు. అంతకు మునుపు వైస్ చైర్మన్ బలరామరెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం అభినందనలు తెలుపుతున్నామని అందులో భాగంగానే మున్సిపాలిటీ పరిధిలోని భూగర్భ మురుగు కాలువలు, రైల్వే రోడ్డు విస్తరణ,రింగ్ రోడ్డు తదితర అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి నందమూరి బాలకృష్ణ ఎమ్మెల్యేగా యాట్రిక్ విజయం సాధించడం, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అదేవిధంగా నందమూరి బాలకృష్ణకు, సిఎం నారా చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలో పార్టీలకతీతంగా అన్ని వార్డులలో సమాన దృష్టితో అభివృద్ధికి బాటలు వేయడానికి కృషి చేస్తామని సమావేశంలో తెలిపారు. ఆ తర్వాత కొంతమంది కౌన్సిలర్లు తమ తమ వార్డులలో చేయవలసిన అభివృద్ధి పనులపై ప్రభుత్వం నుండి వచ్చిన నిధులకు మున్సిపల్ అధికారులు టెండర్లు వేయకపోవడం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇక వేసవిలో వినియోగించవలసిన త్రాగునీటిని వర్షాకాలంలో వినియోగించడం అవసరమా అని ప్రశ్నించారు. అందుకు కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు ఏ సమయంలో నైనా ఎప్పుడైనా అత్యవసర సమయంలో మాత్రమే వినియోగించడానికి కౌన్సిల్ ఆమోదానికి పెట్టడం జరిగిందని తెలిపారు. 13 వ వార్డులో జరిగిన మురుగు కాలువలు, సిసి రోడ్ల నిర్మాణానికి ఖర్చు పెట్టిన నిధులను విడుదల చేయ లేదని ఆ వార్డు కౌన్సిలర్ సునీత రెడ్డి తెలిపారు.

12 వ వార్డులో స్మశాన వాటికలో బోరు బావికి విద్యుత్ కనెక్షన్ లేక నీరు వినియోగించలేకపోవడం జరుగుతుందని విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరా చేస్తే స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం ఉందని ఆ వార్డు కౌన్సిలర్ రహమత్ బీ ప్రస్తావన తీసుకొచ్చారు. చైర్పర్సన్ ఇంద్రజ స్పందిస్తూ వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. 27 వ వార్డులో మౌలిక సదుపాయాలు లేక వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యలను తీర్చాలని ఆ వార్డ్ కౌన్సిలర్ నాగేంద్రమ్మ కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు.

## ఎంపీ బీకే పార్థసారథికి ఘన స్వాగతం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీల తరుపున ఉమ్మడి అభ్యర్థిగా హిందుపురం పార్లమెంట్ నుంచి ఘన విజయం సాధించి, పార్లమెంట్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం అనంతరం మొట్టమొదటి సారిగా స్వస్థలానికి విచ్చేస్తున్న ఎంపీ బికే పార్థసారథికి కోడికొండ చెక్ పోస్ట్ లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికి శాలువుతో పులమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఎవి రమణ, చిలమత్తూరు మండల అధ్యక్షులు చిన్నా ప్రవీణ్, ఉపాధ్యక్షులు వెంకటశివ, లక్ష్మణ మూర్తి, మండల నాయకులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిలు జయచంద్ర, వెంకటాద్రి, మండల సంయుక్త కార్యదర్శి సోముశేఖర్, మనోహర్, జగదీశ్, జనసైనికులు రమేష్ రెడ్డి, రూపేష్, శివకుమార్, రవి, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలు ఉంటే రాజీనామా చేయండి

### – టిడిపి ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి డిమాండ్

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : నైతిక విలువలు ఏమాత్రం ఉన్న మున్సిపాలిటీ చైర్మన్ వెంటనే రాజీనామా చేయాలని టిడిపి కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాలిటీ అత్యవసర సమావేశం చైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో మునిసిపాలిటీ లో టిడిపికి 4700 ఓట్లు మెజార్టీ వచ్చిందన్నారు. దీనిని రెపరండంగా తీసుకొని వైసిపి చైర్మన్ తన పదవికి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. ఎందుకంటే మీ పాలన పట్ల ప్రజలు వ్యతిరేకంగా ఓట్లు వేశారన్నారు. చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో ప్రజల సమస్యలు సమావేశంలో చర్చించాలి తప్ప రాజకీయాలు చేయడం తగదన్నారు. దీంతో రత్నప్ప చౌదరి మాట్లాడుతూ త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యంపై ఏం చేశారని ప్రశ్నించారు. చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న రెండవ వార్డులో నీటి సమస్య పరిష్కరించాలని ఇటీవల అవార్డు మహిళలు మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలిపారని గుర్తు చేశారు. వైసిపి కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సూర్య గౌడ్ మాట్లాడుతూ మూడు నెలల నుంచి ఏ ఈ ని నియమించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొడి చెత్త తడి చెత్త తీసుకెళ్లే వాహనాలు కొత్తవి ఉన్న అవి నిరుపయోగంగా పడి ఉన్నాయన్నారు. కౌన్సిలర్ లక్ష్మీపతి మాట్లాడుతూ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో నీటి సమస్య, పారిశుధ్యం లోపించడం, తాను అధికార దృష్టికి తెచ్చిన ఫలితం లేకపోయిం దని అన్నారు. గోకులం వెంకటరమణ మాట్లాడుతూ పారిశుధ్యం పై తాము ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామ న్నారు. కమిషనర్ అంజయ్య మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కార్మికులు అయినందున తాము గట్టిగా చెప్పలేకపోతున్నామన్నారు. వారిని పరమేంట్ చేయవచ్చు కదా అని సభ్యులు పేర్కొన్నారు. నిధులు ఉన్న పారిశుద్యం, వీధి దీపాలు, త్రాగునీరు సమస్యలు ఎందుకు పరిష్కరించలేక పోతున్నారని చైర్మన్ ఓబుళపతి ప్రశ్నించారు. సభ్యులు సభ దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సోమ శేఖర్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సన్నద్ధం

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం మేజర్ న్యూస్ : వెలగపూడి, ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శనివారం పెన్షన్ల పంపిణీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, డీపీఓ ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఒకటో తేదీనే 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి కావాలని, ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జూలై 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ మొదలు కావాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పెన్షన్ల పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అనేది వారి మండలంలోని కొన్ని ప్రాంతాలను తనిఖీ చేయాలన్నారు. నియోజకవర్గ అధికారులు పెన్షన్ల పంపిణీని ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం బ్యాంకుల నుంచి అవసరమైన నగదు పూర్తిగా విత్ డ్రా చేసుకుని పాయింట్ పర్సన్ లకు అప్పగించాలన్నారు. పెన్షన్ల పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని, జిల్లాలో సజావుగా, విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ అడ్మిన్ అసిస్టెంట్ అజంతుల్లా పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు

ప్రధాన కాలువలలో పూడికతీత పనులు

## వేగవంతంగా పూర్తి చేయండి

### – నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో ప్రధాన కాలువలు (మెయిన్ డ్రైన్ )లలో పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం ఆదేశించారు. నగరంలోని పాతురు లోని మెయిన్ డ్రైనేజీ లో జరుగుతున్న పూడికతీత పనులను శనివారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ మెయిన్ డ్రైనేజీ లలో పూడిక పెరుకుపోవడం వల్ల డ్రైనేజీ నీటితోపాటు వర్షపునీరు ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. జేసిబి లతో పాటు మ్యానువల్ గా ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేసి చెత్త ,పూడికతీత పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు. కాలువలపై ఆక్రమణలు లేకుండా చూసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైనేజీల శుభ్రత తోపాటు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. శ్యానిటరి సెక్రటరీ లు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు లక్ష్మీదేవి,కమల్ భూషణ్,బాబా ఫక్రుద్దీన్, వైకాపా నాయకులు సుబ్బయ్య, గంగాధర్, రవి, శీనా, గౌరీ, రాజా, నాగేంద్ర, ఎమ్ హెచ్ఓ విష్ణు మూర్తి, ఏసిపి హరి ప్రసాద్, డిఈ శేఖర్, ఈ విజయ్ కుమార్ తోపాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





## ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి..

### – జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాకినాడలో జులై 8 ,9 ,10 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక ,రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని వెలికితీయడానికి, అవినీతి అక్రమాల పైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థుల శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని కావున కాకినాడలో జరుగబోయే శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండలం కార్యదర్శి పవన్, వసంత్, త్రిదేవ్, అనిల్, మునవ్, నితిన్, ప్రశాంత్, మంజునాథ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

## యాత్ర పేరుతో టోకరా..

### – గో ధాం యాత్ర కు వెళ్లిన యాత్రికులను మోసం చేసిన ఉదయ శంకర్ ట్రావెల్స్ యాజమాన్యం – డెహ్రాడూన్ లో వదిలి వెళ్ళిన వైనం

### – తీవ్ర ఆవేదనతో జిల్లాకు తిరిగివచ్చిన యాత్రికులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కేదార్నాథ్, బద్రీనాథ్ యాత్రకు వెళ్లిన అనంతపురం యాత్రికులకు ఓ ట్రావెల్ ఏజెన్సీ టోకరా వేసింది. గో దాం పేరుతో అనంతపురంలోని రామ్ నగర్ లో ఉన్న ఉదయ శంకర్ ట్రావెల్స్ కేదార్నాథ్, బద్రీనాథ్ పుణ్యక్షేత్రాల దర్శనానికి పెద్ద మొత్తంలో యాత్రికల నుంచి డబ్బులు వసూలు చేసింది. కేదార్నాథ్ బద్రీనాథ్ పుణ్యక్షేత్రాల దర్శనానికి అనంతపురానికి



చెందిన దాదాపు 70 మంది యాత్రికుల నుంచి 60 వేల చొప్పున దాదాపు కోటి రూపాయలు ఉదయ్ శంకర్ ట్రావెల్స్ వసూలు చేసింది. నగరంలోని రామ్ నగర్ లో ఉంటున్న ఉదయ శంకర అనే వ్యక్తి ఉదయ శంకర్ ట్రావెల్స్ ను నడుపుతున్నాడు. అయితే అనంతపురం నుంచి హరిద్వార్ వరకు యాత్రికలను తీసుకు వెళ్లాడు. కానీ అక్కడ యాత్రికుల నుంచి మిగిలిన సొమ్మును వసూలు చేసి.. మరి కొద్ది సేపట్లో బయలుదేరుదామని చెప్పి అక్కడి నుంచి ఉదయ్ శంకర్ పరారయ్యాడు. ఉదయ్ శంకర్ ట్రావెల్స్ ఆఫీస్ వద్దకు బాధితులు వెళ్లగా.. అక్కడ ఎవరూ లేకపోవడంతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఒక్కొక్కరి నుంచి 60 వేల రూపాయలు వసూలు చేసి దాదాపు కోటి రూపాయలు టోకరా వేశాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయ్ శంకర్ ట్రావెల్స్ యజమాని ఉదయ శంకర్‌పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## 1న ఎమ్మెల్యే నుంచి పింఛనుదారులకు పెంచిన సొమ్ము పంపిణీ

### – టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :ఎన్నికల మేనిఫెస్టోలో హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్‌దారులకు పెంచిన సొమ్ము (రూ. 7000)ను జూలై 1న పండగ వాతావరణంలో పంపిణి చేయనున్నారని ఆత్మకూరు మండల టిడిపి కన్వీనర్ బోయ శ్రీనవాసులు తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రంలో కూడా రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథిగా హాజరై వృద్దులు, వితంతులకు పెంచిన సొమ్ము ఏప్రిల్, మే, జూన్ నేలలకు కూడా సంబంధించి రూ. 1000 చొప్పున రూ. 3వేలు,, జూలై నెల రూ. 4000 వేలు మొత్తం రూ. 7,000లు అందచేస్తారని తెలిపారు.



శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ జూలై 1న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథిగా హాజరు కానున్న పించన్ల పంపిణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఎస్‌జిటి పోస్టులు పెంచాలని..

## జివో నెం. 117 రద్దు చేయాలి నిరుద్యోగుల ధర్నా

### – మద్దతు తెలిపిన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు



అనంతపురము రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్సీలో అనంతపురము జిల్లాలో కేవలం 183 మాత్రమే ఎస్జీటి పోస్టులు విడుదల చేయడంపై నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నగరంలో ఎస్జీటి నిరుద్యోగులు స్థానిక ఆర్ట్స్ కళాశాల నుండి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ అనంతపురము జిల్లాలో గత ఐదేళ్లలో డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో కూటమి ప్రభుత్వంపై నిరుద్యోగులు ఆశపెట్టుకున్నారన్నారు. డిహెడ్, ఎస్జీటిల కోసం జిల్లాలో కోచింగ్‌లు తీసుకుని సన్నద్ధమయ్యే నిరుద్యోగులు 40,000 మంది ఉన్నారని, అయితే కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్సీలో కేవలం జిల్లాకు 183 పోస్టులు మాత్రమే ఇవ్వడం ఎస్జీటి నిరుద్యోగులను తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తుందన్నారు. గత ఐదేళ్లుగా నగరంలో ప్రైవేట్ హాస్టళ్లల్లో ఉంటూ కోచింగ్ సెంటర్లు కోచింగ్ తీసుకుంటూ ఎంతో గ్రామీణ పేద విద్యార్థులు లక్షల రూపాయిలు ఖర్చు పెట్టుకుని డిహెడ్, ఎస్జీల కు సన్నద్ధమయ్యారన్నారు. ఎన్నికల ముందు ఎన్డీఏ నేతలు తాము అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత డిఎస్సీ, ఎస్జీటి పోస్టుల్లో అనంతపురము జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఎస్జీటి పోస్టులను 500కు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమర్‌కు వారు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, నగర అధ్యక్షులు మంజునాథ్, కార్యదర్శి ఉమామహేశ, నాయకులు సమీర్, పవన, నిరుద్యోగ అభ్యర్థులు విష్ణువర్ధన్, ఒంప్రకష్, స్వర్ణలత సదియ హేమంత్ గంగాధర 300 మంది అభ్యరథులు పాల్గొన్నారు.

## పేద కార్మికులపై కక్ష సాధింపు ధోరణి వీడాలి

### –ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి యం. రమేష్‌బాబు




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పథకంలో పని చేస్తున్న పేద కార్మికులు మధ్యాహ్న భోజన పథకం,స్కావెంజర్స్, హాస్టల్ వర్కర్స్, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల పట్ల అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం రాజకీయాలతో ముడిపెట్టి అర్థాంతరంగా తొలగించాలనే ఆలోచనలు మానుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్రిష్ణుడు ,ఎండీఎం యూనియన్ జిల్లా కార్యదర్శి బాషా లతో కలిసి మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రమేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ సేవ చేస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. చిరు ఉద్యోగులు, చాలి చాలని వేతనాలతో కుటుంబ పోషణ గడుపుకుంటూ ఉపాధి పొందుతున్నారని, గత ప్రభుత్వంలో వేతనాల పెంపుదల, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై అనేక ఆందోళనలకు కార్మికులు పిలుపునిస్తూ పోరాటం చేశారని వారు గుర్తు చేశారు.. ఎన్ని ప్రభుత్వాలు మారిన కార్మికుల సమస్యల పట్ల పోరాటాలే శరణ్యమని అలాంటివారికి రాజకీయాలతో సంబంధం లేదన్నారు. పార్ట్ టైం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఎక్కడ లేదని వారిని అప్కాస్ లో విలీనం చేయాలని వారు కోరారు. పై స్థాయిలో ఎవరిని తొలగించొద్దని సీఎం గారు చెబుతున్నా క్రింది స్థాయి లో వాటిని పాటించకపోవడం తగదు అన్నారు.. రాష్ట్రస్థాయిలో ఉద్యోగుల అర్థాంతర తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు.

## పేద దళిత విద్యార్థులకు అదనపు సీట్లు కేటాయించాలి

### – డీసీవోకు దళిత సంఘాల నాయకుల విజ్ఞప్తి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కరువు, పేదరికంతో అనంతపురము జిల్లాలో దళిత విద్యార్థులు డబ్బులు ఖర్చు పెట్టి చదువుకోలేని దుర్బర పరిస్థితులు నెలకొన్నాయని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అదనపు సీట్లు కేటాయించి జిల్లాలో ఎక్కువ మంది దళిత విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ (డీసీవో)కు ఏ. మురళీకృష్ణకు దళిత సంఘాల నాయకులు శనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న,సాకే చీరంజీవి,కురుగుంట పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మీనుగ రామాంజినేయులు, అప్ప జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు బాణాశీ శీన మాట్లాడుతూ అనంతపురము జిల్లాలోలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దళితుల పరిస్థితి మరింత దయనీయమని, ఇక్కడ పనులు లేక హైదరబాద్, బెంగుళూర్ లాంటి పట్టణాలకు వలస వెళ్లి కూలీ పనులు చేసుకుంటున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో వారు తమ పిల్లల చదువులకు మొదటి ప్రాధాన్యతగా అంబేద్కర్ గురుకులాలను ఎన్నుకుంటారని, ఇక్కడ తమ పిల్లలకు సీటు వస్తే తాము పట్టణాలకు కూలీ పనులకు వెళ్లిన మా పిల్లలకు ఇక్కడ భోజనం, విద్య వసతి దొరుకుతాయని, తాము కూడా నిశ్చితంగా ఉండవచ్చునని భావిస్తున్నారన్నారు. అయితే జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పరిమిత సంఖ్యలో సీట్లు ఉండటంతో చాలా మంది నిరుపేద దళిత విద్యార్థులకు సీట్లు లేక వారి తల్లితండ్రులు సంఘాల నాయకులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను, గ్రీవెన్స్‌డేలోనూ పెద్ద ఎత్తున అధికారులకు వినతులు అందచేస్తున్నారన్నారు. అనంతపురము జిల్లాలో ప్రత్యేక పరిస్థితులను జిల్లా కలెక్టర్, రాష్ట్ర గురుకులాల అధికారులకు వివరించి ఉమ్మడి జిల్లాలో సౌకర్యాలు ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5 తరగత నుండి 9వ తరగతి వరకు అదనపు సీట్లు, బ్యాక్ లాగ్ సీట్లు భర్తీ చేయాలని డీసీవోను కోరారు. కార్యక్రమంలో నరసనాయునికుంట తిరుపాలు పాల్గొన్నారు.



## ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడిపత్రి మేజర్ న్యూస్ : ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి కూతురు అశ్విత పుట్టిన రోజు వేడుకలు పట్టణంలోని శ్రీనివాసపురంలో శ్రీ శివ కృష్ణ సాయి వృద్ధాశ్రమంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అలాగే ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ స్థాపించిన రోజు కావడంతో ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ట్రస్టు ప్రారంభం నుంచి ఇదివరకు తన శక్తి మేరకు అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది అన్నారు. అలాగే తన తోటి మిత్రులతో కలిసి కొన్ని సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.పేద ప్రజల సమస్య పరిష్కారం ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు దేరంగుల వెంకటరమణ,అల్లు వెంకట రమణ,దేరంగుల మణికంఠ,పెద్దయ్య, కొండా వెంకట శివ, మావలి బంటు మొదలైన వారు పాల్గొన్నారు.

## కదిరి ఆర్టీసీలో ఇద్దరు పదవీ విరమణ

### - సన్మానించిన జై భీమ్ అసోసియేషన్



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఆర్టీసీ డిపో నందు పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. శనివారం పదవి విరమణ పొందిన కండక్టర్ పిచ్చ ల కిష్టప్ప, ఏడిసి నాగరాజు నాయక్ లను జై భీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల మాలలు దృశ్యాలవలతో ఘనంగా సన్మానించారు. ఇరువురు ఉద్యోగులు ఆర్టీసీకి చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులు వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఉత్సాహంగా గడపాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ఎన్ జి రాజు, గంగాద్రి, అర్జీ నాయక్,కే రమణప్ప, జి ఎన్ స్వామి, బివి నాయక్, ఏ .కులాయప్ప, బాలు నాయక్, గోవిందప్ప, కండక్టర్ కృష్ణప్ప కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలంలో మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ మండల కేంద్రానికి చెందిన తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సూరి శుక్రవారం తమి ళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో మొక్కులు తీర్చుకు న్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ఘనవి జయం సాధించాలని, చంద్రబాబు ముఖ్య మంత్రిగా పదవీ స్వీకారం చేయాలని అరుణాచలేశ్వరునికి తాను మొక్కుకు న్నారని, గత ఎన్నికల ఫలితాలలో కూటమి ఘనవిజయం సాధించడం, చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టడంతో తన మొక్కులు తీర్చుకున్నట్లు ఆయన తెలిపారు.

## సీపీఐ నాయకులపై నమోదైన కేసు కొట్టివేత

హిందూపురం మేజర్ న్యూస్: పరిగి జయమంగళీ నదిలో ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడిన సీపీఐ నాయకులపై నమోదైన కేసును శనివారం నాడు కొట్టివేశారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ 16 నెలల కిందట గత వైసిపి ప్రభుత్వం సీపీఐ నాయకులపై హిందూపురం కోర్టులో నమోదు చేసిన కేసు నేడు కొట్టివేశారన్నారు. ఈ కార్య క్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, పట్టణ కార్యవర్గ సభ్యులు మారుతి రెడ్డి, వెంకటేశప్ప, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులకు కూడా 3 నెలల బకాయిల పింఛన్ అందించాలి

### - సిపిఐ నాయ కులుచల్లా శ్రీనివాసులు




ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ఎజూలై 1 న జరగనున్న సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా వికలాంగులకు కూడా మూడు నెలల బకాయి తో కూడిన పింఛన్ డబ్బులు అందజేయా లని సిపిఐ పార్టీ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు శనివారం టిడిపి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసు లు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జనరల్ కేటగిరి (వృద్ధులు, వితం తువులు) పింఛన్దారు లకు 4000 రూ, వికలాంగులకు 6000 రూ, పెన్షన్ మంజూరు చేయడంతో పాటు ఏప్రిల్ ,మే, జూన్ నెలలకు సంబంధిం చిన బకాయిలతో కలిపి జనరల్ కేటగిరి పింఛన్దారులకు 7000, వికలాంగులకు 150 00 ఇస్తామని టిడిపి నాయకులు ఎన్నికల ముందు నుంచి నాలు గు రోజులు కిందట వరకు పత్రికా ముఖం గా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో సంబంధి త ఉన్నతాధికారులు మాత్రం వికలాంగులకు బకాయిలతో కూడిన పింఛన్ ఇవ్వమని కేవలం 6000 రూపా యలు మాత్రమే పంపిణీ చేస్తామని శనివారం అధికారి కంగా ప్రకటించడం దారుణమని సిపిఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా పెంచిన 6000 తో పాటు మూ డు నెలల బకాయిలతో కలిపి తమకు కూడా ఒకటో తేదీ 15000 రూ, పెన్షన్ వస్తుందని ఎంతో ఆశాభావంతో ఉన్న వికలాంగులకు ప్రభుత్వం ఉన్న ఫలం గా ఒకటవ తేదీ కేవలం రూ 6000 మాత్రమే ఇస్తామని ప్రకటించడంతో ముదిగుబ్బ మండలంలో ఉన్న 1671 మంది వికలాంగ పింఛన్ దారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే వికలాంగులకు కూడా మూడు నెలల బకాయిలతో కలిపిన 15000 రూ, పింఛన్ పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు శనివారం సీఎం చంద్రబాబుకు విన్నవించారు.

## దెబ్బతిన్న వంతెన సమస్య మంత్రి దృష్టికి తీసుకెళ్తాం : ఎంపీపీ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండలంలోని కొడవాండ్లపల్లి సమీపాన మద్దిలేరు వాగుపై గల వంతెన దెబ్బతి నడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని గ్రామ ప్రజలకు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ శనివారం హా మీ ఇచ్చారు. స్థానిక ఎంపీపీ చాంబర్లో కొడవండ్లపల్లి, తదితర గ్రామ ప్రజలు కొడ వాండ్లపల్లి వద్ద గల వంతెన దెబ్బ తినడం తో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించాలంటూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తు లు మాట్లాడుతూ, గతంలో గంగిరెడ్డిపల్లి, కొడవాండ్లపల్లి మధ్య గల మద్దిలేరు వాగుపై వంతెన నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని, గతంలో వచ్చిన వరద ల ఉధృతికి వంతెన దెబ్బతినిందన్నారు. ఈ విషయాన్ని గత ప్రభుత్వం దృష్టికి తేగా తాత్కాలిక మరమ్మ త్తులు చేపట్టారని అనంతరం నీటి ఉధృతికి తాత్కాలి కంగా వేసిన మట్టి కొట్టుకొని పోవడంతో రాకపోకలకు ఇబ్బం దిగా మారిందన్నారు. తద్వారా కొడవలపల్లి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు రాకపోగాలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. అత్యవసర అవసరం ఏర్పడిన, ప్రాణాంతక పరిస్థితులలో సుమా రు 30 కిలోమీటర్లు చుట్టూ తిరిగి జిల్లా కేంద్రానికి నియోజకవ ర్గానికి మండల కేంద్రా నికి వెళ్లాల్సి వస్తోంది అన్నారు.తద్వారా వ్యయ ప్రయాసలకు గురి అవుతున్నా మన్నారు. సుమారు 30 గ్రామాల ప్రజల ఈ వంతెన పై నిత్యం రాకపోకలు సాగిస్తు న్నారని గత ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేపట్టగా తాత్కాలిక ఉపశమన చర్యలు చేపట్టడంతో ప్రస్తుత వర్షాకాలంలో వరద తాకిడికి వంతెన పూర్తి గా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యను మంత్రి దృష్టికి తీసుకొని వచ్చి సకాలంలో చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని, ఈ విషయమై నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశిస్తా నని ఎంపీపీ తెలిపారు.



## అడ్డగోలు బదిలీలపై విచారణ జరపాలి..

### - నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎన్నికల కోడ్ కు మునుపు జరిగిన ఉపాధ్యాయ అక్రమ బదిలీలపై విచారణ జరపాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ,అధ్యక్ష కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస రావులు ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రెండు ప్రధాన ఉపాధ్యాయ సంఘాల నాయకులు అక్రమ బదిలీల దందాలో కోట్ల రూపాయలు ఉపాధ్యాయుల నుంచి దోచుకు న్నారని ఆరోపణలు బహిరంగంగా ఉపాధ్యాయులు చేస్తున్నారని తెలిపారు. పై స్థాయిలో పలువురు ఉన్నతాధికారులు భాగస్వామ్యం వహించినట్లు ఆరోపణలు ఉన్నాయని చెబుతూ ఈ ఉపాధ్యాయ అడ్డగోలు బదిలీల నందు పాత్రదారులైన అధికారులపై, రెండు సంఘాల నాయకుల పాత్ర పై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితులైన ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. అవినీతికి పాల్పడుతున్న ఆ రెండు సంఘాల రికగ్నిషన్ ను రద్దు చేయాలని విన్నవించారు.

## ఇచ్చిన హామీకి కట్టు బడిన ప్రభుత్వం..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛను సొమ్ము ఒకటవ తేదీ నుండి పంపిణీ చేస్తూ ఇచ్చిన హామీని కూట మి ప్రభుత్వం నిలబె ట్టుకోవడం అభినంద నీయమని తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మనోహర్ విలేకరుల సమావే శంలో పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ఇతోదిక ఆర్థిక తోడ్పాటు అందిస్తూ సామాజిక పింఛన్ల సొమ్మును రూ.3000 నుండి 4000 రూపా యలకు పెంచుతా మని, పింఛన్ల సొమ్ము పెంపును ఏప్రిల్ నుండి అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు, గత మూడు నెలలకు చెందిన మూడువేల రూపాయలు నూత నంగా ప్రకటించిన రూ.4వేలు మొత్తం 7000 రూపాయలను జూలై నుండి నేరుగా లబ్ధిదా రుల ఇంటి వద్ద పంపి ణీ చేయడానికి ప్రభు త్వం యుద్ధ ప్రతిపాదిం చిన చర్యలు చేపట్టిం దని, ఇచ్చిన హామీ పట్ల నూతన ప్రభుత్వా నికి ఉన్న చిత్తశుద్ధిని చాటుతోందన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్న ప్రజా సంక్షేమం అభివృద్ధి పట్ల ప్రభు త్వానికి ఉన్న నిబద్ధ తను చాటుతోంద న్నారు. గత వైకాపా హయాం లో 3000 ఇస్తామన్న హామీ నెరవేర్చడానికి ఐదు సంవత్సరాలు పట్టిం దన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా రాష్ట్ర సమగ్ర అభి వృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రమేష్ బాబు, నరసింహ యాదవ్, కృష్ణయ్య, భైరవ, సూర్యనారాయణ చంద్ర నరేంద్ర పాల్గొన్నారు.





ఈనెల 30వ తేదీ పదవీ విరమణ పొందుతున్న అనంతపురం డిఈఓ ఆఫీస్ పరవేక్షకులు శ్రీనాథ్ ని శనివారం డిఈఓ ఆఫీసులో సన్మానం చేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతున్న కడప ఆర్జెడి రాఘవరెడ్డి, డిఈఓ వరలక్ష్మి.

అనంతపురం విద్య మేజర్ న్యూస్

# మంత్రి కందుల దుర్గేష్‌ని కలిసిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినీ ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి శనివారం రాజమండ్రి లోని మంత్రి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంత జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం గురించి చర్చించారు.



# స్టాప్ డయేరియాపై వీడియో కాన్ఫరెన్స్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి జిల్లా కార్యాలయం నుండి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్నటువంటి వైద్య అధికారులు మరియు వైద్య సిబ్బందితోను "స్టాప్ డయేరియా "కార్యక్రమం మీద వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది ,ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ "స్టాఫ్ డయేరియా " కార్యక్రమం పై పలు సూచనలు చేశారు , ముఖ్యంగా జూలై ఒకటో తేదీ నుండి ఆగష్టు 30 వ తేదీ వరకు స్టార్ట్ డయేరియా ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని జూలై ఒకటో తేదీన జిల్లా వ్యాప్తంగా డయేరియా నివారణ కోసం చేయవలసిన కార్యక్రమాల పైన ఒక ప్రణాళిక తయారు చేసుకొని ప్రణాళిక ప్రకారం వైద్య సిబ్బంది గ్రామ స్థాయిలో పర్యటించి అతిసార వ్యాధికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు ప్రతి ఆసుపత్రిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేసుకోవాలన్నరు. అలాగే మీ మీ పరిధిలోని పాఠశాలలు,అంగన్వాడీలు,ప్రభుత్వ హాస్టల్స్ ,రెసిడెన్సియల్ స్కూల్స్ ,ను సందర్శించి. అతిసార నివారణ గురించి అవగాహనా కల్పించాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో అపరిశుభ్రత లేకుండా సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ వారితో కోఆర్డినేషన్ చేసుకొని పట్టణాలలోను ,గ్రామాలలోను ప్వరి శుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల యొక్క త్రాగునీటిని ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి మంచి నీరు అందే విధంగా



చూడాలన్నారు మంచినీరు నిల్వ ఉండే వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలన్నారు ,పైప్ లైన్స్ లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు ,గ్రామాల్లో గాని పట్టణాల్లో గాని అతిసారా కేసులు వచ్చినట్టయితే ఆ ప్రాంతంలో డయేరియా రావడానికి కారణాలు తెలుసుకొని క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందించాలన్నారు, ప్రతి ఆసుపత్రి నందు ఓ ఆర్ ఎస్ కార్నర్ తో పాటు జింక్ టాబ్లెట్స్ ఉంచాలన్నారు.

వైద్య అధికారులు కానీ సిబ్బంది కానీ నిర్లక్ష్యం వహించినచో చర్యలు తప్పువు అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నటువంటి వైద్యాధికారులు గాని స్టాఫ్ నర్స్ కానీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏ ఎన్ఎం లు ఆశ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయలన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో సోషల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బి. ఈశ్వరప్ప శనివారం పదవి విరమణ చేయడంతో తోటి ఉపాధ్యాయులు, మండల, గ్రామ టిడిపి నాయకులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు, నాయకులు మాట్లాడుతూ బీదరికంలో పుట్టి పట్టుదాలతో చదివి ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించుకున్న వ్యకి అని, ఉపాధ్యాయ వృత్తి తో పాటు చిత్రకారుడు, శిల్పి, కళాకారుడని, ఖాళీ సమయాల్లో చిత్రలేఖనం చేయడం ఇప్పటికి చిత్రించిన చిత్రాలు పాఠశాలలో ఉన్నాయని, బెలుగుప్ప ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణదేవరాయ శిల్పం చెక్కి ఉపాధ్యాయులతో ప్రశంసలు పొందారని అంతేగాక కళా రంగంలో కూడా నైపుణ్యం కలిగిన వ్యక్తి అని ఇతని గురించి చెప్పాలంటే చాలా ఉన్నాయని బెలుగుప్ప గ్రామంలో స్వాన్స్ అనే సేవ సంస్థను ఏర్పాటు చేసి ఈ సంస్థ ద్వారా బ్లడ్ డొనేషన్, రాష్ట్రస్థాయిలో జూడో క్యాంపు ను ఏర్పాటు చేయడం ఇలా ఎన్నో రకాల సేవ కార్యక్రమాలను నిర్వహించారని, ఏ గ్రామంలో అయితే ఉపాధ్యాయంగా పనిచేశాడో ఆ గ్రామాల్లో దేవాలయ అభివృద్ధి పాటుపడిన వ్యక్తి అని, బెలుగుప్ప గ్రామంలో శ్రీ ఎర్రితాత దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాడన్నారు. పదవి విరమణ పొందిన అనంతరము కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన ఈశ్వరప్ప మాట్లాడుతూ నేను ఉపాధ్యాయ వృత్తిలో 42 సంవత్సరాలు పని చేయడం జరిగిందని నా ఉపాధ్యాయ వృత్తిలో ఆగస్టు 15, జనవరి 26 ఈ రెండు రోజులు జెండా వందనం చేయకుండా ఎప్పుడో లేనని చేరినప్పుడు నుంచి ఏ రోజు సెలవు పెట్టకుండా విద్యార్థులకు చదువు చెప్పానని నేను ధర్మాన్ని నమ్ముతానని పాఠశాల విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బొమ్మలు వేసి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించానని నాకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చినందుకు అప్పట్లో 20,000 రూపాయలు అవార్డు కింద ఇచ్చారని ఈ డబ్బును పాఠశాలకు ఇస్తానని ఈ డబ్బుతో ఉపాధ్యాయ దినోత్సవం జరపాలని తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన బి, ఈశ్వరప్పకు సతీమణి లలితమ్మకు ఏపీటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ రెడ్డి, వెంకటప్రసాద్, బాలాజీ, మురళీధర్, ఉపాధ్యాయులు, మండల టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సర్పంచ్ రామ్మోహన్, తగ్గుపర్తి సీనియర్ నాయకులు రాధాకృష్ణ, వెంకట్ నాయుడు, జయప్ప పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికృష్ణ, శంకరయ్య, సమ్య పద్మాబాయి, పిఈటి రాజశేఖర్, రామకృష్ణ, రిటైర్డ్ టీచర్ సిరిపురం నాగరాజు, జనసేన మండల కన్వీనర్ సుధీర్, బిజెపి మండల కన్వీనర్ వన్నూరు స్వామి, మాజీ ఎంపిటిసి కంచ రాముడు, విటల్, ధనుంజయ రెడ్డి, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాకినాడలో జులై 8, 9, 10వ తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శిక్షణ తరగతుల యొక్క కర్రపత్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే లక్ష్మయ్య చేతుల మీదగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు వి.వినోద్ ఆర్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు రాజకీయాల పైన మరియు ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదువే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని అక్రమాలను వెలికి తీయడానికి, అవినీతి అక్రమాలపైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థులకు శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల దృష్టిని ఆలోచించి తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ప్రస్తుతం అధికారంలోకి రావడంతో విద్యార్థుల హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. డిగ్రీ ప్రవేశాలను ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్ విధానంలో కొనసాగించాలని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 5045 పోస్టులను భర్తీ చేయాలని పిలుపు నిచ్చారు పెండింగ్లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాకినాడలో జరుగుతున్న శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు శ్యాంసుందర్ పట్టణ నాయకులు రోహిత్, లెనిన్, వర్మ, ఉదయ్ కిరణ్, విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఏలకు గౌరవవేతనం అందించాలి



**గుత్తి, మేజర్ న్యూస్ :** 2024 ఎన్నికల్లో బాగంగా తహసీల్దార్ అదేశాలు మేరకు సమయపాలన లేకుండా విధులు నిర్వహించిన గ్రామ సహయకులకు గౌరవవేతనం అందచేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ సహయకుల సంఘం తరుపున మండల సంఘం నాయకులు శనివారం తహశీల్దార్ భారతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘనాయకులు నారాయణ స్వామి, చిరంజీవి, రాంప్రసాద్, సుధాకర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కోడ్ విడదల అయినప్పటి నుండి ఎన్నికల పోలింగ్ ముగిసే వరకు గ్రామ సహయకులు నిరంతరం శ్రమించి విధి నిర్వహణలో సోంత ఖర్చులతో విధులు చేశామన్నారు. ఎన్నికల సందర్భంగా రికార్డు అసిస్టెంట్ నుండి ఉన్నతాధికారుల జెఆర్యుఆర్ విధులు చేపట్టిన ప్రతి ఉద్యోగికి అదనంగా ఒక నేల గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తమ అభినందించామన్నారు. అదేవిధంగా గ్రామ సహయకుల గౌరవ వేతనం అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విఆర్ఏ లు ఆదినారాయణ, పవన్ బాస్కర్, ధన, వినోద్, జగధీష్, యుగంధర్ తో తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా కేసులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

**- వైద్యాధికారి డాక్టర్ పావని**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల లోపు పిల్లలకు డయేరియా కేసులు రాకుండా ప్రజల్లో అవగాహన పెంచాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ చిన్నారులు అతిసారా సోకి మృతి చెందకూడదని , డయేరియా నియంత్రణకు అనుసరించే చర్యల పట్ల ప్రజలను చైతన్య పరచాలని వైద్యాధికారి డాక్టర్ పావని వైద్య ఆరోగ్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉధృతి అతిసార నియంత్రణపై సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అతిసార అరికట్టేందుకు జూలై 1 నుంచి ఆగస్టు 31వ తేది వరకు రెండు నెలలపాటు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. అతిసార ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ఆరు బయట మల విసర్జన మంచిది కాదని, మరుగుదొడ్ల వినియోగం మేలని, పైప్లైన్ లీకేజీలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి ఆశా కార్యకర్త గ్రామంలో మదర్ క్లబ్ లో తల్లులకు ప్రతిసార ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎం ఎల్ హెచ్ పి లు భవాని, భారతి, నాగ సురేఖ, హిమబిందు, రూప, ఏఎన్ఎం లు పద్మావతి, కోమల, చాముండేశ్వరి, అనూష, హేమలత, లలిత, సలీమా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ పార్థసారధికి

# ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి పార్లమెంటులో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా ఢిల్లీ నుండి బెంగళూరు ఎయిర్ పోర్టుకు శనివారం చేరుకోగా తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని మడకశిర రోడ్ పార్టీ కార్యాలయంలో పార్లమెంటు పరిధిలోని పలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఎంపీ పార్థసారధికి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

# డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పట్టణంలోని భగత్ సింగ్ నగర్ 30 వ వార్డు లో గత కొంతకాలంగా రిజిస్టర్ ఆఫీస్ , కోర్టు ప్రాంతంలో అండర్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైవ్ కాలువలు బ్లాక్ అయి ఉన్నవి. దీనివల్ల మురుగునీటి ప్రవాహం ఆగిపోయి దుర్వాసనతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం 30 వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున దృష్టికి రావడంతో శనివారం కమిషనర్ రామ్మోహన్ రావు తో కలిసి సమస్య ఉన్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సమస్యపై కమిషనర్ రామ్మోహన్ రావు స్పందించి వెంటనే పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేసి సమస్య ను పరిష్కరించారు.

# తాడిపత్రి రోటరీ క్లబ్ ఉచిత కుట్టు శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పట్టణంలోని పేద మహిళల ఉపాధి కోసం ఉచిత కుట్టు శిక్షణ శిబిరము రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విషయము విదితమే. 2023-24 రోటరీ సంవత్సరంలో చివరి బ్యాచ్ శిక్షణా శిబిరము యొక్క ముగింపు కార్యక్రమము శనివారం రోటరీ క్లబ్ లో ఘనంగా జరిగినది. 21 మంది మహిళలు విజయవంతంగా ఆరు నెలల శిక్షణా కాలాన్ని పూర్తి చేసుకున్నారు. ముగింపు కార్యక్రమంలో వీరికి సర్టిఫికెట్ తో పాటు కత్తెర, టైలరింగ్ టేపు పంపిణీ చేయడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు మహిళలకు బహుమతులు అందజేయడం జరిగింది.



ప్రథమ బహుమతి అనసూయ, ద్వితీయ బహుమతి మౌనిక మరియు తృతీయ బహుమతి శ్రీదేవి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కే . రమేష్ బాబు కార్యదర్శి పి .వి . సుబ్రమణ్యం, వోకేషనల్ సర్వీస్ డైరెక్టర్ రఫీ, శిక్షణ శిబిరం అధ్యాపకురాలు చంద్రిక, సీనియర్ రోటరీ సభ్యులు సంజన్న , బాలసుబ్రమణ్యం,అనిల్ కుమార్, నాగేంద్ర, ప్రవీణ్, కిషోర్, మరియు ఇన్నర్ వీల్ క్లబ్ నుండి శైలజ, రేణుక పాల్గొన్నారు.